మనం హైదరాబాద్
బుధవారం | 3 | జనవరి | 2018 | పేజీలు : 16



బాధ్యతను మరింత పెంచింది

హైదరాబాద్ నగరాన్ని ఓడీఎఫ్‌గా కేంద్ర స్వచ్ఛ భారత్ మిషన్ ప్రకటించడం తమకు మరింత బాధ్యత పెరిగిందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలో బహిరంగ మూత్ర విసర్జన లేకుండా చూసేందుకు నిరంతరం కృషిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తిరిగి మరో ఆరు నెలలకు ఓడీఎఫ్ పై సర్వే ఉంటుందని పేర్కొన్నారు. ఈ స్ఫూర్తితో 2018 స్వచ్ఛ సర్వేక్షణ్లో హైదరాబాద్ నగరాన్ని అగ్రస్థానంలో నిలపడానికి మరింత కృషిచేయనున్నట్టు ప్రకటించారు.

- కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి

నగరానికి మరో మకుటం

- 'ఓడీఎఫ్' సిటీగా హైదరాబాద్
- ప్రకటించిన స్వచ్ఛ భారత్ మిషన్
- హర్షం వ్యక్తం చేసిన రామ్మోహన్
- స్వచ్ఛ సర్వేక్షణ్‌లోనూ ముందుంచుదాం
- కమిషనర్ డా. జనార్దన్‌రెడ్డి



హైదరాబాద్‌సిటీ, జనవరి 2(మనం న్యూస్): భాగ్యనగరం మరో అరుదైన ఘనత సొంతం చేసుకుంది. భాగ్యనగరాన్ని 'బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరం (ఓడీఎఫ్)'గా స్వచ్ఛ భారత్ మిషన్ ప్రకటించింది. డిసెంబర్ 27,28 తేదీలలో స్వచ్ఛ భారత్ మిషన్ క్వాలిటీ కంట్రోల్ ప్రతినిధి బృందం హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి బహిరంగ మూత్ర విసర్జనపై తనిఖీలు నిర్వహించింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ గత రాత్రి ఓడిఎఫ్ నగరాలుగా ప్రకటించిన జాబితాలో హైదరాబాద్ మహా నగరం కూడా నిలిచింది.రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి కల్వకుంట్ల తారకరామారావు, జీహెచ్‌ఎంసీ ప్రత్యేక కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైందని మేయర్ బొంతు రామ్మో హన్ తెలిపారు. ఓడీఎఫ్‌గా రూపొందించడానికి ఏడాది కాలంగా ప్రభుత్వం, బల్దియా అనేక వినూత్న కార్యక్రమా లు చేపట్టింది. నగరంలో ఉన్న మొత్తం మురికి వాడల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంది. 'స్వచ్ఛభారత్' కార్యక్రమలో భాగంగా కేంద్రం ప్రభుత్వం ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో వేసే మార్కుల్లో బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరాలు(ఓడీఎఫ్)లదే ప్రధాన పాత్ర. వివిధ అంశాల్లో మొత్తం 4 వేల మార్కులకు గాను.. పూర్తి ఓడీఎఫ్ నగరాలకు 900 మార్కులు కేటాయించింది కేంద్ర ప్రభుత్వం. అయితే భాగ్యనగరంలో ఉన్న 150 వార్డుల్లో కేవలం 112 మాత్రమే ఓడీఎఫ్‌లుగా ఉండడంతో.. గతేడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మార్కులు తక్కువగా వచ్చాయి. దీంతో హైదరాబాద్‌ను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. జీహెచ్‌ఎంసీ వినూత్న ఆలోచనతో కింది కార్యక్రమాలు

మిగతా 2లో...

కేటీఆర్ స్ఫూర్తితోనే ఇది సాధ్యం..

హైదరాబాద్ నగరాన్ని 'బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరం (ఓడీఎఫ్)' గా ప్రకటించడంపై మేయర్ బొంతు రామ్మోహన్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం ఓడీఎఫ్ నగరంగా తీర్చిదిద్దే కార్యక్రమం అత్యంత కఠినమైనప్పటికీ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల రామారావు నిరంతరం ఇచ్చిన స్ఫూర్తితోనే సాధ్యమైందని మేయర్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్ నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు జీహెచ్‌ఎంసీ చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రత ప్రాముఖ్యతలో నగర ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా ఉండి మన హైదరాబాద్ నగర విశిష్టతను పెంపొందించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని మేయర్ అన్నారు.



- నగర మేయర్ బొంతు రామ్మోహన్

ఫస్ట్ ఎస్ఆర్‌డీపీ రెడీ..!



- అందుబాటులోకి అయ్యప్ప సొసైటీ 'అండర్‌పాస్'
- ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్
- ప్రాజెక్ట్ పొడవు 220 మీటర్లు
- రికార్డు స్థాయిలో పనులు పూర్తి

హైదరాబాద్‌సిటీ, జనవరి 2(మనం న్యూస్): వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్ఆర్డీ పీ)లో భాగంగా అయ్యప్ప సొసైటీ జంక్షన్ వద్ద చేపట్టిన అండర్ పాస్‌ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నేడు ప్రారంభించనున్నారు. దాదాపు 44.30కోట్ల రూపాయల వ్యయంతో 450 మీటర్ల పొడవునా చేపట్టిన భూ అంతర్గత రహదారి (అండర్‌పాస్) నిర్మాణం పనులు రికార్డు సమయంలో పూర్తి చేసి నగరవాసులకు అందుబాటులోకి తేవడానికి జీహెచ్‌ఎంసీ ప్రాజెక్ట్ విభాగం ఇంజినీర్లు అహర్నిశలు కృషి చేశారు. 44.30కోట్ల రూపాయల వ్యయంలో యుటిలిటీస్ తరలింపులు కూడా ఉన్నాయి. అయ్యప్ప సొసైటీ మార్గంలో 220 మీటర్లు, కొండా పూర్ 160మీటర్ల పొడవునా నిర్మించే ఈ భూ అంతర్గత రహదారి 7మీటర్ల క్యారేజ్ వేతో కలుపకొని మొత్తం 10మీటర్ల వెడల్పుతో చేపట్టారు. కొండాపూర్ నుంచి అయ్యప్ప సొసైటీ మార్గంలో రెండు లైన్లుగా దీనిని నిర్మించారు. ఈ అండర్‌పాస్ నిర్మాణ పనుల పురోగతిని నగర మేయర్ బొంతు రామ్మోహన్ పలుమార్లు సందర్శించి పనులను వేగవంతమయ్యేలా సమీక్షించారు. అయ్యప్ప జంక్షన్ మార్గంలో ప్రస్తుతం గంటకు 9వేల వాహనాలు ప్రయాణిస్తున్నాయి. 2035 సంవత్సరం నాటికి ఈ వాహనాల సంఖ్య గంటలకు 19వేలకు చేరుతుందని అంచనా.. 2016 ఆగస్టు 8న ప్రారంభమయిన ఈ అండర్ పాస్ నిర్మాణ పనుల పూర్తికి 2018 మార్చి వరకు గడువు ఉన్నా ఇంకా రెండు నెలలు ముందుగానే పూర్తి కావాల్సి ఉండగా ఈ మార్గంలో ఉన్న 132 కె.వి విద్యుత్ టవర్లు, విద్యుత్ లైన్లను

మిగతా 2లో...

'స్పిరిట్ ఆఫ్ లైఫ్' ఆవిష్కరణ

పాజిటివ్ తత్వాన్ని పెంపొందిస్తాయి

జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి



హైదరాబాద్‌సిటీ, జనవరి 2(మనం న్యూస్): ఉద్యోగుల్లో జీవన ప్రమాణాల్లో మార్పు తేవడానికి ప్రతిరోజు ఒక కొత్త సూక్తిని ప్రదర్శించే 'స్పిరిట్ ఆఫ్ లైఫ్' అనే వాల్ పోస్టర్‌ను జీహెచ్‌ఎంసీ డా.బి. జనార్దన్‌రెడ్డి మంగళవారం జీహెచ్‌ఎంసీలో ఆవిష్కరించారు. బ్రహ్మకుమారిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్పిరిట్ ఆఫ్ లైవ్ వాల్ పోస్టర్ల ద్వారా ఉద్యోగులు, సందర్శకులలో పాజిటివ్ తత్వాన్ని పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సిస్టర్ వసంత, వీర వంశీ, అడిషనల్ కమిషనర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

జిల్లా అభివృద్ధికి కృషి చేయండి: యోగితారాణా



హైదరాబాద్, జనవరి 2 (మనం న్యూస్): నూతన ఏడాదిలో హైదరాబాద్ జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ యోగితా రాణా అధికారులకు సూచించారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ క్యాలెండర్, గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన అధికారులనుద్దేశించి మాట్లాడుతూ.. వివిధ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరేందుకు సంబంధిత అధికారులు నిబద్ధతతో పని చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ బడుల్లో మెరుగైన భోదన అందించాలన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బస్తీ పిల్లల్ని చేర్చి, బాలామృతాన్ని చిన్నారులందరికీ అందించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ నిఖిల, ఇంఛార్జి డీఆర్‌ఓ సరళావందనం, ఆర్డీఓ చంద్రకళ, జిల్లా టీజీఓ అధ్యక్షులు కృష్ణాయాదవ్, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

నగరానికి మరో మకుటం

(మొదటి పేజీ తరువాయి)



చేపట్టడంతో అవి సత్ఫలితాలనిచ్చాయి.

చేపట్టిన పలు కార్యక్రమాలు..

1. అందుబాటులోకి అదనపు టాయిలెట్లు
2. సీ.ఎస్.ఆర్ క్రింద షీ-టాయిలెట్ల నిర్మాణం
3. షీ-టాయిలెట్లకు మహిళ అటెండెంట్లు
4. టాయిలెట్ల దత్తత
5. టాయిలెట్ల అటెండెంట్లకు ప్రత్యేక డ్రెస్ కోడ్
6. టాయిలెట్ల స్పాన్సర్
7. మరుగుదొడ్ల కాపు...గౌరవ గృహాలు
8. నగరంలో బల్దియా దీపావళి
9. పారిశుధ్య కార్మికులకు హ్యాండ్ వాష్ లిక్విడ్లు
10. అనధికార లేఅవుట్లలో టాయిలెట్ల నిర్మాణం
11. లాఠీ, సీటీ కార్యక్రమం
12. బహిరంగ మూత్ర విసర్జనపై స్పెషల్ డ్రైవ్
13. గులాబీ పూల ద్వారా చైతన్యం
14. క్రికెటర్ సురేష్ రైనా చిత్రాలతో ప్రచారం
15. 'నేను మారతాను'..అంటూ పది సూత్రాల ప్రతిజ్ఞ


మురికి వాడల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలం సరిపడని ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ సామూహిక మరుగుదొడ్లను నిర్మించింది. పలు సమస్యాత్మక స్థలాల్లో ఉన్న మురికి వాడల్లో ప్రి-ఫ్యాబ్రికేటేడ్ మరుగుదొడ్లను నిర్మించింది. ప్రభుత్వ, రైల్వే స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నవారికి మరుగుదొడ్లు కట్టుకోవడానికి అధికారికంగా అనుమతివ్వడం కుదరదు. అయినప్పటికీ.. వారు ముందుకొస్తే ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. ఈ చర్యల ఫలితంగా హైదరాబాద్‌కు ఓపెన్ డెఫెకెషన్ ఫ్రీ (ఓడీఎఫ్) ఘనత దక్కింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2018 మొత్తం 41 నగరాలు పోటీ పడ్డాయి.

బ్యాంక్ చెక్కులతో జరభద్రం

లావాదేవీలలో చెల్లని చెక్కులు ప్రయోగించే అవకాశం

తస్మాత్‌జాగ్రత్త అంటున్న వ్యాపారులు, బ్యాంక్ అధికారులు

హైదరాబాద్, జనవరి2(మనంన్యూస్) నగరంలో ప్రధాన వ్యాపార మార్కెట్లు అయిన బేగంబజార్, మోండా, వివిధ కూరగాయలు, ఉల్లి మార్కెట్లలో ఎక్కువగా వ్యాపారులు, బ్యాంక్ చెక్కులతో చెల్లింపులు జరుపుతుం టారు. నగరంలో తీసుకున్న చెక్కును ఇతర రాష్ట్రాల్లో సైతం వారు ధనరూపంలోకి మార్చుకునే అవకాశం ఉండటంతో వివిధ ప్రాంతాలకు చెందిన వ్యాపారులు, వివిధ రకాల సామగ్రిని నగరానికి తీసుకువచ్చి అమ్మకాలు జరుపుతుంటారు. డబ్బు తీసుకుపోవడానికి ఇష్టపడని వారు దూరప్రాంతాలకు చెందినవారు ఎక్కువగా చెక్స్ రూపంలో లావాదేవిలు జరపడం సర్వసాధారణంగా మారింది. గత ఏడాది స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం అయిన ఆరు బ్యాంకుల చెక్కులను వ్యాపారలావాదేవిలలో తీసుకొవద్దని తాజాగా ఎస్‌బీఐ,స్పష్టం చేసింది. గత ఎడాది, ఏప్రిల్ మాసంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం అయిన బ్యాంకుల్లో ప్రధా నంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, బికనీర్, జైపూర్ మైసూర్ లతో పాటుగా భారతీయ మహిళా బ్యాంక్, గత సం వత్సరం ఏప్రిల్ 1వ తేదీన ఎస్‌బీఐలో విలీనం కాగా ఈ బ్యాంకు చెక్కులకు 31 డిసెంబర్ 2017, వరకు మాత్రమే గడువు విధించారు. ఈ ఆరు బ్యాంకుల విలీనంతో ఎస్‌బీఐ ప్రపంచబ్యాంకుల సరసన నిలిచింది, విలీనం అయిన బ్యాంకుల ఖాతాదారులు నూతనంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెక్కులను తీసుకొవాల్సి ఉంది.



చెల్లని చెక్కులతో భద్రం..

నగరంలోని మార్కెట్లు ప్రైవేట్ ఫైనాన్స్, నిర్వాహకులు సాధారణంగా చెక్స్ తీసుకొని వడ్డీలకు పైసలు ఇస్తుంటారు. తీసుకున్న వ్యక్తి అనుకున్న సమయానికి డబ్బు ఇవ్వని పక్షంలో వ్యాపారి ఇచ్చిన చెక్కును బ్యాంక్‌లో వేసి చెక్ బౌన్స్ నోటిసు పంపడం, దానితో డబ్బుతీసుకున్న వ్యక్తి అసలు వడ్డీతో కలిపి కట్టడం జరుగుతుంది. కాని తాజాగా రద్దు అయిన చెక్కులతో వ్యాపారాలు జరపడం వల్ల వ్యాపారులు, ఫైనాన్స్ ఇచ్చినవారు, మోసపోయే ప్రమాదం ఉందని దీనితో అందరూ ఎస్‌బీఐ బ్యాకులో విలీనం అయిన ఆరు బ్యాంకులకు చెందిన చెక్కులను తీసుకొవద్దని నిపుణులు, వ్యాపార సంఘాలు, సోసైటీ నిర్వాహకులు స్పష్టం చెశారు.

ఫస్ట్ ఎస్ఆర్‌డీపీ రెడీ..!

(మొదటి పేజీ తరువాయి)

తొలగించడంలో జాప్యం జరిగింది. ఈ 132 కేవీ విద్యుత్ టవర్లు, హెచ్‌టీ విద్యుత్ లైన్లను తొలగించడానికి ట్రాన్స్కోకు అవసరమైన నిధులు ముందుగానే జీహెచ్‌ఎంసీ డిపాజిట్ చేసినప్పటికీ 2017 మే మాసంలో పూర్తిచేయాల్సిన పనులను 2017 అక్టోబర్ 3వ తేదీన ట్రాన్స్‌కో పూర్తి చేసింది. దీంతో పాటు ఇటీవల నగరంలో కురిసిన భారీ వర్షాల వల్ల అండర్ పాస్ నిర్మాణ పనులకు దాదాపు పదిరోజులు నిలిచిపోయాయి. అయినప్పటికీ ట్రాన్స్‌కో పూర్తిచేసిన విద్యుత్ లైన్ల మార్పిడి అనంతరం మరో ఐదు నెలల గడువు ఉన్నప్పటికీ డిసెంబర్‌లో అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్ పనులను పూర్తి చేసినట్టు జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి. జనార్దన్‌రెడ్డి తెలిపారు.

అండర్ పాస్ ప్రత్యేకతలివే..

1.భూ అంతర్గత రహదారి మొత్తం పొడవు 450 మీటర్లు,

2.70 మీటర్ల పొడవు క్లోజ్డ్ బాక్స్

3.380 మీటర్ల విస్తీర్ణంలో అప్రోచ్ రోడ్లు

4.కొండాపూర్ నుంచి అయ్యప్ప సొసైటీ వరకు రెండు లైన్ల రహదారి

5.70 మీటర్ల పొడవునా చేపట్టాల్సిన క్యాష్ బ్యారియల్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

6.ఈ అండర్ పాస్ నిర్మాణం ప్రారంభంతో మాదాపూర్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులకు గణనీయంగా తగ్గనుంది.

ఆకట్టుకుంటున్న అండర్‌పాస్ వాల్ అందాలు..

భూ అంతర్గత రహదారి గోడలను జీహెచ్‌ఎంసీ తనదైన రీతిలో ముస్తాబు చేసింది. మిరమిట్లు గొలిపే రంగురంగుల పెయింటింగ్‌లు చూపరులను కట్టిపడేస్తున్నాయి. పైనుంచి వాహనాలు వెళ్తుంటే అటవీ అందాలను వీక్షిస్తూ ప్రయాణిస్తున్న అనుభూతి కలిగేలా పెయింటింగ్ వేశారు.











డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని సంస్కరించి సన్మార్గంలో పెట్టడానికి మన రక్షక భటులు సరికొత్త విధానాన్ని అనుసరిస్తున్నారు. భర్త పట్టుబడితే భార్యకు, పిల్లలు పట్టుబడితే తల్లిదండ్రులకు 'కౌన్సెలింగ్' ఇస్తున్నారు. తమ తప్పు లేకున్నా తమ వారికోసం 'బాధిత' కుటుంబ సభ్యులు దీన్ని భరిస్తున్నారు.

పదవీవిరమణ కేవలం వృత్తికి మాత్రమే... వయసుకు కాదు

చంపాపేట్, జనవరి 02 , మనం న్యూస్ : పదవీవిరమణ కేవలం వృత్తికి మాత్రమే, వయస్సుకు కాదని చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. మంగళవారం చంపాపేట్ డివిజన్ పరిధిలోని మల్ రెడ్డి రంగారెడ్డి నగర్ కాలనీ కి చెందిన ఎం.భూపతి రెడ్డి డి.ఆర్.డి.ఎల్. దేశ రక్షణ శాఖలో పని చేసి పదవీవిరమణ ఇటీవల చేశారు.మల్ రెడ్డి రంగారెడ్డి నగర్ కాలనీ వాసులు ఎం.భూపతి రెడ్డికి పదవీవిరమణ ఆత్మీయ సన్మానం కార్యక్రమం మల్ రెడ్డి రంగారెడ్డి నగర్ కాలనీలో ఉన్న మెగా ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ సామ రమణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని, ఎం.భూపతి రెడ్డి దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ సామ రమణారెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం డిఆర్డి ఎల్‌లో 33 సంవత్సరాల పాటు అంకిత భావంతో, నిస్వార్ధ, నిబ ద్దత సేవలు అందించిన ఘనత ఎం.భూపతి రెడ్డికే దక్కింది. అలాగే మాజీ శాస్త్రవేత్త , మాజీ రాష్టపతి అబ్దుల్ కలం గారితో కలిసి పని చేయడం గొప్ప విషయం, అభినందనీయమని అన్నారు. అలాగే ఎంప్లాయిస్ యూనియన్‌లో కూడా అనేక సంవత్సరాలు ఉద్యోగులకు సేవ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి రంగారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు యాదయ్య, ప్రతినిధులు రాధాకృష్ణ, కృష్ణయ్య, బాలస్వామి, తిరుపతి రెడ్డి, వెంకట నారా యణ, అది నారాయణ, పాల్గొన్నారు.



పదవీవిరమణ ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సామ రమణారెడ్డి

ఆరోగ్యవంతమైన జీవనానికి వ్యాయామం తప్పనిసరి

ఎల్బీనగర్, జనవరి 2, మనం న్యూస్ : ఆరోగ్యవంతమైన జీవనానికి వ్యాయామం తప్పనిసరి అని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం గ్రీన్ పార్కుకాలనీలో సంక్షేమసంఘం సభ్యులు ఏర్పాటుచేసిన ఆక్యుప్రెషర్ వైబ్రెషన్ చికిత్స శిబిరాన్ని కాలనీ వాసులతో కాలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు ఆరోగ్యంగా జీవించడానికి పౌష్టికాహారం, శారీరక వ్యాయామం ఎంతో అవసరమని, ఈ ఆధునిక యుగంలో యాంత్రిక జీవనానికి అలవాటుపడి అనారోగ్యానికి గురవుతున్నారని, తక్షణమే ఆరోగ్యంగా ఉండేందుకు రకరకాల మందులు వాడుతూ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వీటన్నింటిని అధికమించేందుకు అక్యుప్రెషర్ వైబ్రేషన్ చికిత్స చేయడంతో నరాల్లో రక్త ప్రసరణ జరిగి అన్ని అవయావాల పనితీరు మెరుగవడంతో ఆరోగ్యంగా ఉండేందుకు దోహాద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షలు కె.జగన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు యాదలక్ష్మి, వార్డు సభ్యులు గువ్వల వెంకట్‌రెడ్డి, గుండ్ల రాజ్యలక్ష్మి, ఏరియా కమిటీ సభ్యులు మధుసూధన్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, జగజీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆక్యుప్రెషర్ వైబ్రేషన్ చికిత్స శిబిరాన్ని ప్రారంభిస్తున్న ముద్రబోయిన శ్రీనివాసరావు

6న ఛలో హైదరాబాద్ : సీఐటీయు

హయత్ నగర్, జనవరి 2 , మనం న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ డిమాండ్ చేస్తూ జనవరి 6న చలో హైదరాభాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటీయూ నాయకులు ఆలంపల్లి మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా కార్మికులతో కలిసి మంగళవారం పెద్ద ఒబర్‌పేట్ నగర పంచయతీ పరిదిలోని పసుమాముల వార్డు కార్యాలయం వద్ద పోస్టర్ విడుదల చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గత 3 సంవత్సరాలుగా నగర పంచయతీ కార్మికులకు ఇచ్చిన హామిలు ఏ ఒక్కటీ అమలు చేయలేదని, స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రి కేటీర్ నాలుగు సార్లు చర్చలు జరిపినా పలితం లేదనీ వేతనాలు పెంచుతారని ఎదురు చూసిన కార్మికుల నోళ్లల్లో మట్టి కొట్టారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం మాటలకు మాత్రమే పరిమితమని చెప్పడానికి మున్సిపల్ వర్కర్స్ పరిస్తితే ఉదాహారన అన్నారు. సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలన్న సుప్రీం కోర్ట్ ఆర్డర్‌పై ప్రభుత్వానికి భాద్యత లేకుండా జీహెచ్ఎంసీ వాల్లకు పెంచి నగర పంచయతీ కార్మికులకు పెంచకపోవడం వెనక అంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. 2019 ప్రతి కార్మికుడూ ప్రభుత్వానికి ఓటుతో బుద్ది చెప్పాలన్నారు. అందుకే ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించడానికి జనవరి 6న ఇందిరా పార్క్ నుండి సుందరయ్య పార్క్ వరకు మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామనీ ఈ ప్రదర్శనకు ముఖ్య అథిదులుగా టీ.మాస్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర నాయకులు ప్రజా యుద్ద నౌక గద్దర్, సిఐటీయూ రాష్ట్ర ప్రదాన కార్యధర్శి సాయిబాబు హాజరౌతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ యూనియన్ అద్యక్ష, కార్యధర్శులు బి.మైసయ్య, వీరయ్యా, స్వామి, బాలక్రిష్ణ, మంజుల, జంగమ్మ, క్రిష్ణవేని పాల్గొన్నారు.

శిలాఫలకంపై పేరు పెట్టడం ఎంతవరకు సమంజసం



నాచారం, జనవరి 2 మనం న్యూస్ : అధికారిక అభివృద్ధి కార్యక్రమల సందర్భంగా ఏర్పాటు చేసిన అభివృద్ధి శిలపలకంపై కాలనీ సంక్షే సంఘం అధ్యక్షులు పేరు ఎట్లా పెడుతారని అమ్ ఆద్మీ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్, బాబానగర్ కో-అపరేట్ సొసైటి అధ్యక్షులు బొట్ల సాయిలు ఖండించారు. జీహెచ్‌యంసీ అధికారులకు కనీసం ప్రోటోకాల్ పట్టించడం కూడా తెలియకపోతే, స్థానిక ప్రజా ప్రతినిధులకైన తెలియాలి. మంగళవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలో సుమారు రూ. 40 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన శిలా ఫలకంపై కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పేరు జలగం శ్రీనివాస్‌కు ఏ ప్రోటోకాల్ ఉందని అభివృద్ధి పనుల శిలపలకంపై ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ జీహెచ్‌యంసీ కమిషనర్ పేరుతో రూపొందించిన శిలపలకంపై ఏ ప్రోటో కాల్ లేని వ్యక్తుల పేరు పెట్టిడం ఎంత వరకు సరైందని ప్రశ్నించారు. ఇదే విషయంపై ఇన్‌చార్జీ కాప్రా డిప్యూటి కమిషనర్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నిస్తే స్పందించ లేదు. మల్లాపూర్ కార్పోరేటర్ అయిన స్పందించి తక్షణమే కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడి పేరును తొలగించాలని పేర్కోన్నారు. లేని పక్షంలో అమ్ ఆద్మీ పార్టీ, బాబా నగర్ కో-అపరేట్ సొసైటి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని సాయిలు హెచ్చరించారు. కాలనీ సంక్షేమ సంఘం తమ సొంత నిధులను కెటాయించి అభివృద్ధి పనులు రోడ్డు వేసుకుంటే అప్పుడు పెద్ద శిలపలకం ఏర్పాటు చేసుకుంటే ఎవరు అభ్యంతరం వ్యక్తం చేయారు. కానీ జీహెచ్‌యంసీ నిధులు కెటాయించి చేస్తున్న అభివృద్ధి చేస్తున్న పనులకు ప్రైవేట్ వ్యక్తల పేరు ఎట్లా పెడుతారని అవేదన వ్యక్తం చేశారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

హయత్‌నగర్, జనవరి 2, మనం న్యూస్ : హయత్‌నగర్ మండల కార్యాలయం ప్రాంగణంలోని ఆసుపత్రినందు మంగళవారం వయోవృద్దులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ హరిత ధన్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు. అనంతరం 60 సంవత్సరాలకు పైబడిన వృద్దులకు అవసరమైన పరికరాలని అందచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటీసీ తావుల నర్సింహ్మ, డాక్టర్లు మనీష్, వికాస్, శ్రీదేవి, ముబీనా పాల్గొన్నారు.

కాలనీ సమస్యలపై పాదయాత్ర



కాలనీలో పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న

వనస్థలిపురం, జనవరి 02, మనంన్యూస్ : బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ లోని వికార్ సెక్షన్ కాలనీలో నెల కొన్న సమస్యలపైన మంగళవారం స్థానిక కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మిప్రసన్న పాద యాత్ర నిర్వహించారు. కాలనీలలోని సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాలనీలో నెల కొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పద్మ, ఆలయ కమిటీ మెంబర్ అర్చన, డ్వాక్రాసంఘాల సభ్యులు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన కార్మిక సంఘం నేతలు



నాచారం, జనవరి 2 మనం న్యూస్ : నూతన సంవత్సరంను పురస్కరించుకొని రాష్ట ముఖ్యమంత్రి కేసీఆర్‌ను టిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు యాదవ్ ఆధ్వర్యంలో కలిసి కార్మిక పక్షపతి ప్రభుత్వం అని అన్నారు. 2018 సంవత్సరంలో నూతన కార్మిక చట్టాలను తీసుకొచ్చి మరింత కార్మికుల సంక్షేమ కోసం పటుపడాలని కోరారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌కెవి రాష్ట్ర నాయకులు బూరుగు మారుతీ రావు, పి నారాయణ, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం

24 గంటల విద్యుత్‌తో... ప్రతి ఇంటికి ముందే దీపావళి వెలుగులు వచ్చాయి

ఉప్పల్ జోన్, జనవరి 2, మనం ప్రతినిధి : ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే భాంగారు తెలంగాణ సాద్యమని ఉప్పల్ సర్కిల్ టిఆర్ఎస్ సినియర్ నాయకులు కంచమీద శీవయ్య ముదిరాజ్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకోని శీవయ్య ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా శీవయ్య ముదిరాజ్ మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పలు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వేళ్లాయని ఆయన పేర్కోన్నారు. దేశంలో ఇప్పటి వరకూ ఎక్కడా జరగని, చేయలేని అభివృద్ధి పనులు చేస్తున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి తెలంగాణ సీఎం కేసీఆర్‌తోనే సాద్యపడినట్లు శీవయ్య తెలిపారు. 2019లో రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను గెలిపించుకునేందుకు తామంత కృషిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ కార్యకర్తలతో పాటు శీవయ్య ముదిరాజ్ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా, అంతకుముందు ఎంబిసి ఛైర్మన్, టీఆర్ఎస్ సినియర్ నాయకులు తాడూరి శ్రీనివాస్, మెడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఇన్‌చార్జ్ భేతి సుభాష్‌నెడ్డిని శీవయ్య ముదిరాజ్ అద్వర్యంలో శీవయ్య యువసేన నాయకులతో ఆయన వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురికి నూతన సవంత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత కోంత కాలంగా పార్టీలో ఉంటూ నిజాయితిగా పనిచేస్తున్న శీవయ్య ముదిరాజ్ ఈ దఫా నామినేటేడ్ పదవులలో స్థానం కల్పించాలని శీవయ్య అభిమానులు కోరారు. పార్టీ నిర్ణయానికి తాను కట్టుబడి ఉన్నానని శీవయ్య చెప్పారు. పార్టీ తనకు ఏ పదవి ఇచ్చిన గౌరవంగా భావిస్తూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ టీఆర్ఎస్ పార్టీకి తాను వీర సైనికుడిలా సేవ చేస్తానని వారితో చెప్పారు. కాగా, త్వరలో చేపట్టబోయే నామినేటేడ్ పదవులలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు స్థానం కల్పించేందుకు తమ వంతుగా వారికి సహాయ సహకారాలు అందిస్తామని, అందుకు ప్రతి కార్యకర్తకు కోంచేం వేనుక ముందైనా నిరుత్సాహ పడకుండా పార్టీకి సేవలందించాలని తాడూరి శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, బేతి సుభాష్ రెడ్డిలు స్పష్టంచేశారు.



ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ప్రగతిభవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉప్పల్ సర్కిల్ టిఆర్ఎస్ సినియర్ నాయకులు కంచమీద శీవయ్య ముదిరాజ్

హిమాయత్‌నగర్‌లో సిల్క్, కాటన్ ఎక్స్‌పో కమ్ సేల్ ప్రారంభం



కాటన్ ఎక్స్‌ఓ కమ్ సేల్‌ను ప్రారంభిస్తున్న సినీ హీరోలు రవీంద్రా రెడ్డి, విష్ణు రెడ్డిలు

హిమాయత్‌నగర్, జనవరి 02, మనం న్యూస్ : నగరా ప్రజలకు అత్యంత తక్కువ ధరలకే చేనేత దుస్తువులను సంక్రాంతి సందర్భంగా అందించడం అబినందనీయమని సిని హిరోలు రవీంధ్ర రెడ్డి, విష్ణు రెడ్డిలు అన్నారు. మంగళవారం సిల్క్ , కాటన్ ఎక్స్‌పో కమ్ సేల్‌ను హిమాయత్‌నగర్‌లోని టిటిడి కళ్యాణమండఫంలో వారు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికులను ప్రతి ఒక్కరు చేనేత దుస్తువులు కనుగొలు చేసి వారిని అదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.అనంతరం సిల్క్, కాటన్ ఎక్స్‌పో కన్వీనర్ అక్బర్ అలీ మాట్లాడుతూ ఈ ఎక్స్‌పో నేటి నుంచి ఈనెల 13 వరకు ఉంటుందని, ప్రతి రోజు ఉదయం పదిన్నర నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కోన్నారు. ఈ సిల్క్, కాటన్ ఎక్స్‌పో కమ్ సేల్ ఎక్స్‌పోలో ఉప్పాడ, చందేరి, కలమ్‌కరీ, వెంకటగిరి, రజస్థాన్, హ్యాండ్ బ్లాక్ ప్రింట్, భాగల్‌పూర్, పోచంపల్లి, బెంగాలి, కాశ్మీరి, లక్నో, బనారస్, కాంతా వర్క్ శారీస్ అందుబాటులో ఉన్నాయని వారు వెల్లడించారు. డిజైనర్ సూట్స్, డిజైనర్ బ్లౌజర్, డిజైనర్ టాప్స్, జైపూర్ బెడ్ షీట్స్, జైపూర్ లాక్స్ బ్యాంగిల్స్, జైపూర్ స్టోన్ జ్యుయాలరి, కోండపల్లి టాయ్స్ వంటి వస్తువులు ఎక్స్‌పోలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.


శిశువిహార్‌లో ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటు



ఎల్ఈడీ వీధి దీపాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాగంటి

అమీర్‌పేట, జనవరి 2, మనం న్యూస్: వెంగళరావునగర్ డివిజన్‌లోని స్టేట్‌హోమ్‌లో ఎల్ఈడీ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మంగళవారం విద్యుత్ దీపాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్ యాదవ్, విజయ్ ముదిరాజ్, దినేశ్ చౌదరి, మాజీ కార్పొరేటర్ శ్యామ్ ముదిరాజ్, నర్సింహా, బోడ రామచందర్, నర్సింగ్‌రావు, ఆవుల శ్రీనివాస్ గౌడ్, అఫ్సర్, పాషా, రాములు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



అమీర్‌పేట, జనవరి 2, మనం న్యూస్: ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సనత్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఖాదర్ తెలిపిన వివరాల ప్రకారం భరత్‌నగర్‌లో కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ఓ మృతదేహాన్ని స్థానికులు మంగళవారం గుర్తించారు. సనత్‌నగర్ పోలీసులకు సమాచారాన్ని ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. ఎటువంటి గుర్తింపు పత్రాలు, ఆధారాలు లభించకపోవడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సనత్‌నగర్ పోలీసు స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి : మంత్రి

అమీర్‌పేట, జనవరి 2, మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలని, అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సకాలంలో పూర్తయ్యేలా చూడాలని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. మంగళవారం నార్త్‌జోన్ జిహెచ్ఎంసి అధికారులు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు శాసన, పరిపాలన విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నార్త్‌జోన్ జోనల్ కమిషనర్ శంకరయ్య, డిప్యూటీ మునిసిపల్ కమిషనర్ శైలజ, ఈఈ సురేశ్, ఎ.ఎం.ఓ.హెచ్ వెంకటరమణ, ఏసీపీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి తలసానికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిహెచ్ఎంసి అధికారులు

మాజీ సైనికులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలి

-అమ్మిక రంగయ్య గౌడ్



ఉపముఖ్యంమంత్రి మహమూద్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న అమ్మిక రంగయ్య గౌడ్

హిమాయత్‌నగర్, జనవరి 02,మనం న్యూస్: మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అమ్మిక రంగయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీని కలిసి కేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమ్మిక రంగయ్యగౌడ్ బషీర్‌బాగ్‌లో విలేకరులతో మాట్లాడుతూ మాజీ సైనికులకు గత ప్రభుత్వాలు ఇళ్ల స్థలాలు చేటాయించినప్పటికిని లబ్ధిదారులకు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మాజీ సైనికులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

బాలాపూర్, జనవరి 02, మనంన్యూస్: కాంగ్రెస్ సీనియర్ నాయకులు బడంగ్‌పేట్ నగరపంచాయితీ వైస్‌ఛైర్మెన్ చిగిరింత నర్సింహ్మారెడ్డి 44వ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలాపూర్ మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పుస్తకాలు, ప్లేట్‌లు పంపిణీ చేశారు. అనంతరం అన్నధానం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనను గజమాలతో ఊరేగింపు నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు నిమ్మల నరేందర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యాక్షులు అంజిబల్‌రాజు, మేఖల సంజీవ, కొలన్ తిరుపతిరెడ్డి, పన్నాల శ్రీకాంత్‌రెడ్డి, పన్నాల రాజేందర్, సరికొండ బాలక్రిష్ణగౌడ్, కొత్తకాపు తిరుపతిరెడ్డి, శ్రీరాములు, జంగయ్య, సిలువేరి సాంబశివ, ఎన్ఎస్‌యూఐ రంగారెడ్డిజిల్లా నాయకులు ప్రణయ్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నగరంలో యాచకుల గురించి సమాచారం తెలిపిన శ్రీసాయికృష్ణకు రూ. 500 రివార్డు ప్రిసన్ కంట్రోల్ రూం వారు అందచేశారు.


సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



అధికారులకు సూచనలు చేస్తున్న డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్

అమీర్‌పేట, జనవరి 2, మనం న్యూస్: డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సనత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మిబాల్‌రెడ్డి అన్నారు. డీవీఎం కాలనిలో నెలకొన్న కలుషిత నీటి సమస్య పై స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులను కార్పొరేటర్ కోరారు. స్పందించిన డీజీఎం శ్రీనివాస్‌రావు సమస్యను పరిష్కరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి వంశీ కృష్ణ, వార్డు సభ్యులు షమీవుల్లా, పద్మ, సబిత తదితరులు పాల్గొన్నారు.

మూసాపేటలో పర్యటించిన డిప్యూటీ మేయర్



అమీర్‌పేట, జనవరి 2, మనం న్యూస్: నగర డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ మంగళవారం మూసాపేట డివిజన్‌లో పర్యటించారు. పాండురంగనగర్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని జిహెచ్ఎంసి, ట్రాఫిక్ అధికారులకు డిప్యూటీ మేయర్ సూచించారు. అంతేకాకుండా బస్టాండ్‌లలో బస్‌షెల్టర్‌లను నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

– మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

నాచారం, జనవరి 2 మనం న్యూస్ : అభివృద్దే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మల్లాపూర్ డివిజన్‌లోని బాబానగర్‌లో రూ.40 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజ సంక్షేమంతో పాటు, రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక మైన దృష్టిపెట్టి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తు న్నాడని అన్నారు. గ్రేటర్‌లోని అన్ని డివిజన్లులో మౌలిక సదుపాయలతో పాటు ప్రతి కాలనీకి సీసీ రోడ్లు ఏర్పాటుకు ప్రణాళిక బద్దంగా నిర్మాణం కోసం నిధులు కెటాయిస్తున్నట్లు తెలి పారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించి ప్రజలకు అందుబాటులోనికి తీసుకు రావాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రాం మోహన్, ఉప్పల్ ఎమ్మె ల్యే ఎన్వి ఎస్ఎస్ ప్రభాకర్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, టిఆర్ఎస్ ఉప్పల్ ఇన్‌చార్జ్ బేతి సుభాష్ రెడ్డి, అధికారులు కాప్రా ఇన్‌చార్జి డిసి డా.యాదగిరిరావు, అధికారులు ఈఈ కోటేశ్వర రావు, డిఈ బాలకృష్ణ, ఏఈ వేణు, స్థానిక నాయ కులు రాపోలు సతీష్, కుంటి కృష్ణ, జీవన్‌రెడ్డి, యాదగిరిచారి, విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.


బాబానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, మేయర్, ఎమ్మెల్యే

పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై అవగాహన పెంచాలి

బాలాపూర్, జనవరి 02, మనం న్యూస్ : ప్రజలకు పరిశుభ్రత, పారి శుద్ధ్యంపై అవగాహన పెంచాలని మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో భాగంగా బాలాపూర్ మండల్ ,బడంగ్‌పేట నగరపంచాయితీ పరిధిలోని అల్మాస్‌గూడలో జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలను పారిశుద్ధ్యంపై చైతన్య పరుచడం, బహిరంగ మూత్ర విసర్జన, చెత్త సేకరణ మొదలైన వాటిపై అధికారులు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని, పురపాలక సంఘ సేవల కొరకు గూగుల్ ప్లే స్టోర్ నుండి పురసేవ యాప్ ను డౌన్‌లోడు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు బడంగ్‌పేట్ నగరపంచాయితీ అభివృద్ధి కొరకు రూ. 52 కోట్ల 72 లక్షల నిధులు మంజూరు చేశామని బడంగ్‌పేట్ నగరపంచాయితీని ఆదర్శవంతమైన పంచాయి తీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. డిసెంబర్ 4వ తేదిన ఢిల్లీ నుండి వచ్చే స్వచ్ఛ సర్వేక్షణ్ బృందానికి జరిగిన అభివృద్ధిని చూపిస్తామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 4041 మున్సిపాలిటిలలో మన రాష్ట్రంలోని 72 మున్సిపాలిటిలలో 27 మున్సి పాలిటిలను ఎంపిక చేశారు. ఈ ఎంపిక చేసిన మున్సిపాలిటిలలో బడంగ్‌పేట్ నగర పంచాయితీ ఒకటి అని తెలిపారు. ఈ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బడంగ్‌పేట్ నగర పంచాయితీ ఎంపికైతే కేంద్రం నుండి ప్రత్యేక నిధులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయితీ చైర్మెన్ సామనర్సింహ్మాగౌడ్, వైస్ చైర్మెన్ చిగురింత నర్సిం హ్మారెడ్డి, కౌన్సిలర్ స్వప్న వెంకటరెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్, ఏనుగు రాంరెడ్డి, నాగేందర్‌గౌడ్, తుఫాన్‌రెడ్డి, పుట్టగళ్ళ సంతోష్, విష్ణువర్ధన్‌రెడ్డి, సుబాన్‌రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ అధికారి వెంకట్‌రెడ్డి, ఏ.ఈ యాదయ్య, వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

పటేల్ యూత్ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

బాలాపూర్, జనవరి 02, మనం న్యూస్ : బాలాపూర్ మండలం సర్వే నెంబర్ 74లో ప్రభుత్వ భూమిలో పటేల్ యూత్ భవనానికి స్థలం కెటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 10 లక్షల నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర బీజేపీ నాయ కులు కొలన్ శంకర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డికి మంగళవారం వినతి పత్రం అందచేశారు. దీనికి ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తక్షణమే స్పందించి స్థానిక ఎమ్మార్వోతో మాట్లాడి రూ. 10 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందచేసిన వారిలో వంగేటి లక్ష్మారెడ్డి, కల్లెం ఎల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కల్లెం గోవిందరెడ్డి, వంగేటి శ్రీనివాస్‌రెడ్డి, సింగిరి జైహింద్, నవాబ్ శ్రీనివాస్‌రెడ్డి , పోరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేస్తున్న నాయకులు


రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్‌ను, మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీనివాస్

జవహర్‌నగర్, జనవరి 2, మనం న్యూస్ : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ గ్రామంలోని కె ఎన్ ఆర్ కాలనీలో నివ సించే కన్నెబోయిన శ్రీనివాస్‌యాదవ్ (37) నగరంలో ఓ బేకరిలో పని చేస్తున్నాడు. రోజు మాదరిగానే పనికి వెళుతుండగా మంగళ వారం ఇంటి నుంచి నడుచుకుంటూ వెళుతూ ప్రధాన రహదారిపై ఉన్న బస్టాప్‌కు వెళుతుండగా గుర్తు తెలియని వాహనం అతడిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయాల పాలై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు సూర్య పేట జిల్లా తిరుమలగిరి మండలం చిన్న పడిశాల గ్రామానికి చెందిన వాడు. ఇతడికి భార్య స్రవంతితో పాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గతంలో ఈ రోడ్డుపై ఇలాంటి ప్రమాదాలు కోకొల్లలు గా జరిగాయి. నెల రోజుల క్రితం జరిగిన రోడ్ల ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా ఓ మహిళ అక్కడిక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఇప్పటి వరకు పోలీసులు వాహానాలను గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకోకపోవడం పట్ల విమ్మలు వినపడుతున్నాయి.

ధ్యానంతో మనస్సు ప్రశాంతత



ఎల్బీనగర్, జనవరి 02, మనం న్యూస్ : ధ్యానం, యోగాలతో మనస్సు ప్రశాంతత చెందుతుందని సరూర్‌నగర్ కార్పొరేటర్ అనిత దయాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ధ్యాన్య తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ రోజువారి పనులలో వత్తిడికి గురవుతూ మానసికంగా ఆందోళన చెందుతున్నారని దీంతో దీర్ఘకాలిక రోగాల భారిన పడే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. రోజు కనీసం 30 నిమిషాలు ధ్యానం చేసినట్లయితే మనస్సు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ ఉచిత ధ్యాన తరగతులు జనవరి 4 వరకు సరూర్‌నగర్‌లోని వెంకటేశ్వర కాలనీ రోడ్డు నెంబర్ –3 లో ఉదయం పది గంటల ముప్పై నిమిషాల నుండి పదకొండు గంటల ముప్పై నిమిషా వరకు జరుగుతాయని, సాయంత్రం ఆరు గంటల ముప్పై నిమిషాల నుండి ఏడు గంటల ముప్పై నిమిషాల వరకు నిర్వహి స్తారని తెలిపారు. సమాచారం కోసం 7674821839, 9949932608 అనే నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవు తుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందో ళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విష యంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారులు మెప్పు పొందుతారు. ఆదాయా నికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగు తుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సర దాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలు న్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కు తారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతా యి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కు వగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవా రికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

ఓటర్ లిస్టులో పేర్ల గల్లంతుపై బీజేపీ ఆగ్రహం

- **తొలగించిన ఓటర్లను వెంటనే నమోదు చేయాలని డీసీకి వినతి**
- **అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి**

మేడ్చల్, జనవరి 2, మనం న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఓటరు లిస్టులో పేర్ల గల్లంతపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ మల్కాజిగిరి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ వేణుగోపాల్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆర్కె శ్రీనివాస్, బీజేపీ మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు వి. శేఖర్‌యాదవ్, మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ ఎస్ .శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి రాజ్యలక్ష్మీ, జిల్లా ఉపాధ్య క్షుడు ప్రియతం రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ డాక్టర్ నర్సింహ్మ గౌడ్‌లు మాట్లా డుతూ... మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో తొలగించిన ఓటర్లను వెంటనే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా అధికారులు స్పందిం చి ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాలో పేర్లు నమోదు జరిగేలా తగు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. డీసీని కలిసి వినతి పత్రం అందచేసిన వారిలో సీనియర్ నాయ కులు, భానుప్రకాశ్, సదానంద్‌గౌడ్, రమేశ్‌గౌడ్, సునిల్ యాదవ్, జనార్ధన్ ఠాకూర్, దివాకర్, గణ,చందూ, లక్ష్మణ్, సత్యనారాయణ, శివ ఉన్నారు.



ఉప కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న బీజేపీ నాయకులు

కేన్సర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన అవశ్యం



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

- **సయ్యద్ సాధిక్ అలీ**

మేడ్చల్ , జనవరి 2, మనం న్యూస్ : విభిన్న రకాల కేన్సర్‌లు వాటి లక్షణాలుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరముందని కిమ్స్ బీబీ ఆసుపత్రి (మలక్‌పేట) జనరల్ మేనేజర్ సయ్యద్‌సాధిక్ అలీ అన్నారు. మంగళవారం మౌలాలి చౌరస్తాలో సామాజిక సేవ కార్యకర్త ఇమామ్ మక్‌సూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్‌సాధిక్ అలీ మాట్లాడుతూ... మన దేశంలో కేన్సర్ బారిన పడే వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుందని, దీనికి కారణం ప్రజ లలో అవగాహన లేక పోవడమే ముఖ్య కారణమని అన్నారు. ముందుగా వ్యాధి నిర్ధారణ జరిగితే తక్కువ వ్యయంతోతో ప్రాణాలతోబయట పడే అవకాశం ఉందని తెలిపారు. కిమ్స్‌బిబి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ, ఇహెచ్ ఎస్ సదుపాయం ఉంటుందని తెలిపారు. ఈ ఆసుపత్రిలో 20 నుండి 30 శాతం తక్కువ వ్యయంతో వైద్య సేవలు అందుతాయని వెల్లడించారు. ఈ వైద్య శిబిరంలో కిమ్స్ బిబి హెల్ కేర్ ప్రమోషన్స్ మేనేజర్ కె. చందర్ గుప్తా మౌర్య, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఎస్.కె. అహ్మద్ అఫ్జలుద్దీన్ , రహీముద్దీన్, డాక్టర్ మీర్జా, డాక్టర్ రేఖ, డాక్టర్ గాంధీ, సయ్యద్ అమీన్, అహ్మద్, పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

కేన్సర్‌తో పాటు అన్ని సాధారణ వ్యాధులకు సంబంధించి నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని వైద్య శిబిరం నిర్వాహకులు, సామాజిక సేవా కార్యకర్త ఇమ్మద్ మక్‌సూసీ తెలిపారు. మౌలాలి సుధా హోటల్ వెనుక వీధిలో సామాజిక సేవా కార్యకర్త ఇమ్మద్ మక్‌సూసీ ఆధ్వర్యంలో కిమ్స్ బీబీ ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన డాక్టర్ మీర్జా, డాక్టర్ రేఖలు పర్యవేక్షణలో బీపీ, కీళ్ల నొప్పులు, బీఎంఐ, బరువు తగ్గడల, సాధారణ వ్యాధులకు సంబంధించిన పలు రకాల చికిత్సలకు ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందచేశారు.

కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల నాగేష్ , ఎల్‌కె గోవర్ధన్‌రెడ్డిలు తమ అనుచరులతో తరలి వెళ్లి సర్వేను కలుసుకుని పూలబోకేలను అందించి, ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.



-(మేడ్చల్ మనంన్యూస్)

సీపీఎం చేపట్టిన టీ మాస్ కార్యక్రమంలో భాగంగా వినాయక్‌నగర్‌లో ఆ పార్టీ మహిళలు పర్యటించారు. ఈ కార్యక్రమంలో మంగ, రాజమణి, మంజుల, శోభ, మణెమ్మ, నిర్మల, ఎల్లమ్మ, అనిత, లక్ష్మీ తదితరులు బస్తీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారంలో మల్కాజిగిరి సర్కిల్ అధికారులు విఫలమైనారని వారు విమర్శించారు.



(మేడ్చల్, మనం న్యూస్)

చందాబాగ్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

మేడ్చల్, జనవరి 2, మనంన్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని చందాబాగ్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టీ మాస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మల్కాజిగిరి సీపీఎం పార్టీ కార్యకర్తలు చందాబాగ్‌లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల ఎదుటనే పొంగి పొర్లుతున్న డ్రైనేజీ నీటి సమస్యను స్థానిక ప్రజలు వారి దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి సీపీఎం కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సయ్య, అన్నపూర్ణలు మాట్లాడుతూ... ప్రధాన రహదారిపై ప్రభుత్వ పాఠశాలు ఎదుటనే గత కొంత కాలంగా మురుగు నీరు రోడ్లపై చేరుతున్నా చర్యలు తీసుకునే నాథుడే లేడని విమర్శించారు. అనునిత్యం ఇళ్ల ముంగిట చేరుతున్న డ్రైనేజీ కారణంగా భరించ లేనిదుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, దోమలు విపరీతంగా విజృంభించి అవి కుట్టడంతో రోగాలు సోకి పలువురు ఆసుపత్రుల పాలువుతున్నా అధికారులలో చలనం లేదని వాకె విమర్శించారు. డివిజన్ కార్పొరేటర్ ఇంటికి కూత వేటు దూరంలోనే ఇలా పరిసరాలు ఉన్నా పాలకులు, అధికారులు చర్యలు తీసుకోక పోవడం శోచనీయమన్నారు. స్వచ్ఛ హైదరాబాద్, స్వచ్ఛ మల్కాజిగిరి అటు మేయర్, ఇటు జీహెచ్ఎంసీ అధికారులు ఆర్భాటపు ప్రచారం చేస్తున్నారే తప్ప ఆచరణలో వాస్తవానికి, వారి ప్రకటనలకు ఏ మాత్రం పొంతన ఉండటం లేదని దుయ్యబెట్టారు. ఇకనైనా అధికారులు స్పందించి సత్వరమే సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.



సమస్యలు పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

తాండూర్‌లో రైతుల ధర్నా

- **నీటిపారుదల శాఖ కార్యాలయం ఎదుట ధర్నా, వంటావార్పు**

తాండూరు టౌన్, జనవరి 2(మనంన్యూస్): రైతులకు రెండు నెలల నుంచి పొలాలకు సాగు నీరు అందడం లేదు.నీటిని వేరేవైపు గల చేనులో కొంతమంది పెద్ద నాయకులు మళ్లించడంతో విసుగు చెందిన యాలాల మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన రైతులు తాండూరు పట్టణంలోని నీటిపారుదల శాఖ కార్యలయం ముందు మంగళవారం వంటవార్పు నిర్వహించి ధర్నా చేపట్టారు. రెండు నెలలనుంచి జుంటుపల్లి ప్రాజెక్టు నుంచి మా పొలాలకు సాగునీరు రాక తాము తీవ్రంగా అవస్తలు పడుతున్నామని వాపోయారు. తద్వారా మేము ఇబ్బందులు ఎదుర్కొక తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. పంటలు సకాలంలో పండకపోవడంతో నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. విసుగు చెందిన రైతన్నలు నీటిపారుదల శాఖ ముందు ధర్నా చేపట్టిన విషయమును తెలుసుకున్న బిజెపి జిల్లా ఇంఛార్జి రమేష్ ధర్నా వద్దకు చేరుకుని రైతులతో మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించేలా చూస్తానని రైతులను సముదాయించారు. అంతేగాకుండా రైతుల సమస్యను పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందని, అక్కంపల్లి గ్రామా నికి చెందిన రైతులకు అండగా ఉండి సమస్యను పరిష్కరి స్తానని రమేష్ హామీ ఇచ్చారు. అంతకు ముందు నీటిపారుదల శాఖ ఎఇ ధర్మారా వు మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ సంద ర్భంగా రైతులకు స్పష్టం చేశారు.



నీటిపారుదల శాఖ ముందు ధర్నా చేస్తున్న రైతులు

జనం లేకుండానే సాదా సీదాగా.. సభలు కానిచ్చారు



జనం లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

కీసర(జనవరి2)మనంన్యూస్: కీసర మండలం లోని అహ్మద్ గూడ, రాంపల్లి, చీర్యల,గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. రాంపల్లి లో మంగళవారం సర్పంచ్ మునిగంటి జ్యోతి అధ్యక్షతన జరిగిన గ్రామ సభ జనం లేక వెలవెల బోయింది.జనం.రాకకోసం అధికా రులు చాలా సేపు వేచి చూసినా లాభం లేకుండా పోయింది.సభకోసం ఏర్పాటుచేసిన కాలీ కుర్చిలే దర్శనమిచ్చాయి.దీంతో కొంతమంది మహిళలతోనే సభను సాదాసీదాగా కొనసాగించారు.ఇదివరకు జరిగిన సమావేశాల్లో చేసిన తీర్మానాలకు తలా తోకా లేక దిక్కులేకుండా పోవడం తో ప్రజల నమ్మకం పోయిందని,సర్పంచ్ తనా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఉప సర్పంచ్ పి,మహిపాల్ రెడ్డి కార్యదర్శి నిలదీశారు.రాంపల్లి గ్రామంలో జరుగుతున్న అక్రమాలపై గ్రామ సభలు నిలదీసిన ఫలితం లేకపోవడం వల్లనే ప్రజలు గ్రామ సభకు దూరంగా ఉన్నారని పేర్కొన్నారు.చీర్యల,అహ్మద్ గూడ,సర్పంచులు లావణ్య శ్రీనివాస్,బి,నానునాయక్ అధ్యక్షత జరిగిన గ్రామసభలో హరితహారం,స్వచ్ఛభారత్,మరియు గ్రామాభివృద్ధితో పాటు 14 అంశాలపై చర్చించారు.ఉప సర్పంచి బి,రమేష్,ఎంపీటీసీ సభ్యులు సంగీత,బాలరాజు,శ్రీనివాస్ గౌడ్ ,సత్య రెడ్డి, వనిత బాల్ రెడ్డి,పంచాయతీ సభ్యులు ఈ గ్రామ సభలో పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పూజలో ఎన్‌ఆర్‌ఐ రవిశంకర్



రవిశంకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

తాండూరు టౌన్,జనవరి 2(మనంన్యూస్): తాండూరు పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్ఆర్ఐ పి.రవిశంకర్ శ్రీ అయ్యప్పస్వామి పూజ లో పాల్గొన్నారు. పూజలో భాగంగా చంద్రశేఖర్ గురుస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమంతో ఆలయ ప్రాంగణం అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమోగింది.అభిషేక ప్రియుడైన స్వామికి పంచామృత అభిషేకాలతో అభిషేకం చేసి అనంతరం 18 మెట్ల పూజ కార్యక్రమం నిర్వహించి మాలధారణ గావించిన అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో తరలివచ్చారు.భక్తులు , కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప ప్రసాదాల స్వీకరించి తన్మయం చెందారు.ఈ పూజలో ఆలయ నిర్వహకులు కేశవరెడ్డి,మాదవరెడ్డి, గురుస్వా ములు,తదితరులు పాలొన్నారు.ఆలయం అభివృద్ధికి తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తానని పటేల్ రవిశంకర్ హామీ ఇచ్చారు.

భగవంతునిపై భక్తి భావం పెరుగుతుంది

- **మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి**



ఆఖండ పారాయణంలో పాల్గొన్న మహిళలు

తాండూరు టౌన్, జనవరి 2(మనంన్యూస్): పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ ఆడిటోరియంలో జరుగుతున్న శ్రీ విష్ణుసహస్ర నామ ఆఖండ పారాయణ కార్యక్రమంలో భాగంగా మంగళశారం మహి ళలతో అఖండపారాయణం చేపట్టారు. ఈ కార్యక్రమం గత నెల 28న గీతాస త్సంగ్ సమితి తాండూరు శఖ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించడంజరిగింది.బుధవారం ఈ కార్ర్య కమం ముగింపు దశకు చేరుకుంటుంది.ఇందులో భాగంగాప్రతి రోజు ఒక్క కార్యక్రమం చేస్తు మంగళవారం మహిళలతో ప్రత్యేక కార్యక్రమం చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఇలాంటికార్యక్రమం మహిళలతో చేపట్టడం గొప్పగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, భగవం తునిపై భక్తి భావంపెరుగుతుందని అన్నారు.చెడు ఆలోచనలకు దూరంగా ఉంటామని మహిళలకు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పీఠాలకు చెందిన మాతాజీలు, మహిళా సంఘం అధ్యక్షులు, నేతలు, మాతాజీలు చేసి న ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.

బంగారు తెలంగాణ అభివృద్ధిలో

అందరూ భాగస్వాములు కావాలి

- **కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు**

మేడ్చల్, జనవరి 2, మనంన్యూస్ : బంగారు తెలంగాణ రథ సారథి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో రాష్టంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం అవసరమని ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఉప్పరిగూడ రాజానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం '(2018) క్యాలెండర్‌ను కార్పొరేటర్ ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు మాటాడుతూ... కొత్త సంవత్సరం కాలనీ మరింత అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాక్షించారు. నూతన సంవత్సరం అందరికి మంచి జరగాలని, విజయ వంతం కావాలని ఆకాంక్షించారు. కాలనీలలో మౌలిక సదుపాయల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నానని చెప్పారు. అభివృద్ధిలో కాలనీ వాసుల భాగస్వామ్యం అవశ్యమని చెప్పారు. ప్రధానంగా ధీర్ఘకాలికంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించినట్లు తెలిపారు. కాలనీల అభివృద్ధికి ఐక్యత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసి, వార్డు మెంబర్ కె. సత్యనారాయణ, అధ్యక్షుడు అమరేశ్వర్‌రావు, ఎం ఎస్ఆర్ ఆంజనేయులు, రాజేశ్వర్‌రావు, బలరామ్, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు

ఎన్‌పీఆర్‌డీ జిల్లా కమిటీ సమావేశం

వికారాబాద్ టౌన్ జనవరి 2 మనం న్యూస్: ఎన్‌పిఆర్‌డి వికారాబాద్ జిల్లా కమిటీ సమావేశం శంకర్ జిల్లా అధ్యాక్షతన జరిగింది. జె. దశరథం ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాట్లాడుతూ వికలాం గులకు తెలంగాణ ప్రభుత్వం చాలా చిన్న చూపుగా చూస్తూ పెన్షన్ ఇవ్వ కుండా వికలాంగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారి తెలిపారు. వారు క్రింది డిమాండ్స్‌ను తెలిపడం జరిగింది.1. వికలాంగులు పెళ్ళి చేసుకుంటే 2 లక్షలు ఇవ్వాలి మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.2. రద్దయిన వికలాంగుల ఫించన్లు పునరు ద్దరిం చాలి3. వికలాంగులకు ఎలాంటు షరతులు లేకుండా 5 లక్షల రుణం ఇవ్వాలి4. రద్దయిన అంత్యోదయ కార్డులను తిరిగి ఇవ్వాలి 5. డబుల్ బెడ్‌రూం ఇండ్లు 5 శాతం వాటా కల్పించాలి6. జిల్లాకు ప్రత్యేకంగా వికలాంగుల గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి పై డిమాండ్లను ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యాక్షులు ఎచ్. యాదయ్య, ఎండి. సలీమ్ (జిల్లా సహాయ కార్యదర్శి)గోపాల్ (జిల్లా కోశాధికారి) జె. ప్రశాంత్ కుమార్(వికారాబాద్ మండల కన్వీనర్)పాల్గొన్నారు.

నేడు కొడంగల్‌కు ఉప ముఖ్యమంత్రి మహముద్ అలీ రాక

కొడంగల్, జనవరి 02, మనం న్యూస్ :నేడు కొడంగల్‌కు డిప్యూటి సిఎం మహముద్ అలీ రనున్నాట్లు కడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజి ఎమ్మేల్యే గురునాథ్ రెడ్డి అన్నారు.టిఆర్ఎస్ పార్టీ కార్యలయంలో ఎర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ రెపు ఉదయం 10 గంటలకు స్థానిక కెఎస్‌వి ఫంక్షన్ హల్‌లో ఎర్పాటు చేసిన ముస్లిం సొదరుల సమావేశానికి హజర వుతా రన్నారు. ఈ సమావేశంలో మాజి జేడ్‌పి వైస్ చేర్మేన్ క్రిష్ణ, పట్టణ ఉప సర్పంచ్ ఎస్ఎం గౌసన్, ఇంతియాజ్, దత్తు రెడ్డి, ముక్తార్ తదితరులు పాల్గోన్నారు.

ఎమ్మెల్సీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

కొడంగల్, జనవరి 02, మనం న్యూస్:నూతన సంవత్సరాన్ని పూరష్కరించూకొని కొడంగల్ నియోజకవర్గ నాయకుడు, టిఅర్ఎస్‌వి వికారబాద్ జిల్లా కొఆర్డినేటర్ కొట్ల మహిపాల్ ముదిరాజ్ ఏంఏల్‌సీ నరేందర్ రెడ్డి కి శుభకంక్షాలు తేలిపారు. మంగలవారం నాడు ఏంఏల్‌సీ నరేందర్ రెడ్డి నివాసంలో కొడంగల్ నియోజకవర్గ టిఅర్ఎస్ నాయకులు ఏంఏల్‌సీ , జడ్పి చేర్మేన్ సునీతమహేందర్ రెడ్డి లకు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభకంక్షాలు తేలిపపారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ మాజి జడ్‌పీటీసీ సభ్యులు ఏనుగుల భాస్కర్, కొస్గి ఎంపీపీ ప్రతప్‌రెడ్డి, మదుయాదవ్ తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా భక్తులతో కిటకిటలాడుతున్న దేవాలయాలు

వికారాబాద్ టౌన్ జనవరి 02, : గతంలో నుండి వర్ధమానమునకు వస్తున్నా రోజులు అన్ని మంచి జరగాలని, భవిష్యత్తు బంగారు వనంగా మారేల కొత్త అశలు ఆశయాలు, ఆలోచనలు, మేము వేసె ప్రతి అడుగు తీసుకునే ప్రతి నిర్ణయం బాగుండాలని, ఈ సంవత్సరం మేము చేసె ప్రతి పనిలో విజయం కావాలని భక్తులు జిల్లాలో ప్రముఖ దేవాలయలో ఉదయం నుండి సాయంత్రం 7 గంటల వరకు అలయల దగ్గర జాతరను తలపించే అదిక సంఖ్యలో భక్తులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతు రాత్రి వేళ్లల్లో ఆలయాల దగ్గర జాగారం చేసినారు. జిల్లాలోని పాంబండ రామలింగేశ్వర స్వామి, వికారబాద్ అనంత పద్మనాభ దేవాలయం, మైలరం వేంకటేశ్వర దేవాలయలలో భక్తుల రద్దీ గత సంవత్సరం కన్నా ఎక్కువగా ఉంది. మన సమాజం లో ఉన్నా ఆధ్యాత్మికథతో భక్తులు అలయాలలో దర్శణం చేసుకున్నారు.

దోమలగూడలో మహా పడిపూజ



హైదరాబాద్, జనవరి 2, మనం న్యూస్ : దోమలగూడలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వామి వారి నామస్మరణలతో అక్కడి ప్రాంతం దద్దరిల్లిపోయింది. సాయి గురు స్వామి, అశోక్ గురుస్వామి, రమేశ్‌లు, నరేష్ గురుస్వాముల ఆధ్వర్యంలో మహా పడి పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తి గీతాలతో స్వాములు భజనలు చేశారు. అయ్యప్ప మాలదారణ వేసిన కన్నె స్వాములు పెటైతుల్లి నృత్యాలతో భక్తులను మరింతగా ఆకట్టుకున్నారు. అలాగే వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో నరహరి, సాయి, సాయి కుమార్ స్వామి, అభిషేక్ స్వామి కార్తీక్, అభిలాష్, నరేందర్, నవీన్ స్వాములు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న సాయిబాబ

గచ్చిబౌలి, జనవరి 2, మనం న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబ పరిశీలించారు. డివిజన్ పరిధిలోని గౌలిద్దొడిలో జరుగుతున్న యుజిడి పనులను పర్యవేక్షించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రాగం జంగయ్యాయాదవ్, నాయకులు బాబుశేట్, వినోద్, మహరాజ్, సేత్వాజ్ పాల్గొనారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టెలికంనగర్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో గుడిసెలు దగ్ధం అయిన సంఘటనలో నివాసం కోల్పోయిన కళావతి, లింగమ్మలకు స్థానిక కార్పొరేటర్ సాయిబాబ నిత్యావసర సరకులు అందించారు. ప్రభుత్వం తరుపున అందాల్సిన సహాయాన్ని కూడా అందేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న పండాల సతీష్‌గౌడ్

బాలానగర్, జనవరి 2, మనం న్యూస్ : ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మంగళవారం ఫతేనగర్ గణేష్ గుడి వద్ద లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాగర్‌రావు, సర్పంచ్ వెంకటేశ్, బద్రి శంకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ

భగత్‌సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమానికి ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ముఖ్యఅతిధిగా విచ్చేసి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమణ గురుస్వామి, సందీప్, ఆర్.సాగర్‌రావు, ఆల్విన్ కాలనీ సొసైటీ అధ్యక్షులు ప్రకాశ్, జవహర్, నగేష్‌గుప్త, ఉపేందర్, సురేందర్‌నాయుడు, గుబ్బల విజయ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌బీ కాలనీలో అభివృద్ధి పనులు ప్రారంభం

- రూ.50 లక్షలతో జీహెచ్‌ఎంసీ మోడల్ మార్కెట్, రూ.10 లక్షలతో థర్మల్ నిర్మాణ భవనం ప్రారంభం
- శరవేగంగా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాం : మంత్రి మహేందర్‌రెడ్డి
- శివారు ప్రాంతాల అభివృద్ధికి జీహెచ్‌ఎంసీ నిధులు కేటాయింపు : నగర మేయర్
- ప్రజలకు మోడల్ మార్కెట్ అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



మోడల్ మార్కెట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి మహేందర్‌రెడ్డి , మేయర్ తదితరులు

మౌలాలిహెచ్‌బీకాలనీ, జనవరి 2, మనం న్యూస్ : హెచ్‌బీకాలనీ డివిజన్‌లో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన మోడల్ మార్కెట్‌ను, ఈపీఎస్ టెక్నాలజీ ద్వారా వార్డు ఆఫీసు ఆవరణలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన థర్మల్ నిర్మాణ భవనాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఉప్పల్ టీఆర్ఎస్ ఇన్‌ఛార్జి బేతి సుభాష్‌రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యలతో కలిసి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో చెప్పుకోదగ్గ నగరంగా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నా మని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి కూలీ నాలీ కోసం, ఉద్యోగాల కోసం వచ్చి హైదరాబాద్‌లో ఉంటున్న వారికి ఈ మోడల్ మార్కెట్లు అందు బాటులో ఉంటాయని అన్నారు. హైదరాబాద్‌లో ఉన్న 150 డివిజన్‌లలో ఈ మోడల్ మార్కెట్ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు అనంతరం మేయర్ మాట్లాడు తూ మనం మారుదాం.. మన నగరాన్ని మారుద్దాం అనేనినాదంతో ఇప్పటికే హైదరాబాద్ నగరాన్ని గ్రీన్ సిటీ నగరంగా మార్చడానికి హరితహారం, జీహెచ్ ఎంసీ స్వచ్ఛ టాయిలెట్లు, రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ.... రామంతాపూర్‌లో ఇప్పటికే రెండు మోడల్ మార్కెట్ నిర్మాణాలు జరిగాయని, అవి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ.. డివిజన్‌లో ఇప్పటికే రూ 12 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. రాష్ట్ర ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రం ముందజంలో నిలుస్తుందన్నారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా క్యాలెండర్‌ను మంత్రి, మేయర్, ఎమ్మెల్యేలు ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, కొత్త రామారావు, టీఆర్ఎస్ నాయకులు శ్రావణ్‌కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వంజరి ప్రవీ ణ్, ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, నాయకులు ప్రసాద్‌గౌడ్, శోభాగౌడ్, భాగ్య, లక్ష్మీ, శ్రీవాణి, ప్రియాంక, బోదాసు రవి, నర్సింహ్మా, రఘు, పోచయ్య, యాదగిరి, కరుణాకర్, వసంత రావు, రతన్ సూర్యప్రకాశ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రమే, డివిజన్ అధ్యక్షుడు రాంప్రదీప్, డిఎల్‌ప్రసాద్, బాలరాజ్, తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్ మంట్ అసోసి యేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు లయన్ టి. సత్యా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రామేశ్వర్‌రెడ్డి, కోశాధికారి ఎం.స్వామిదాస్, సలహాదారులు లయన్ సి. రాం చందర్, ఆర్. శ్రీనివాస్‌రెడ్డి సభ్యులు తాజుద్దీన్, జితేందర్‌రెడ్డి, సునితారెడ్డి, బుచ్చిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మంజులావాణీ, సూర్య చంద్రారెడ్డి, కె. శ్యామలారావు పాల్గొన్నారు.

మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది



వేడుకల్లో మాట్లాడుతున్న హరీష్‌రెడ్డి

కెపిహెచ్‌బికాలనీ, జనవరి 2, మనం న్యూస్ : కెపిహెచ్‌బికాలనీ మూడవ ఫేజ్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ముసునూరి అకాడమీ ఆఫ్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ వారి ఆధ్వర్యంలో పంచదశ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బాలాజీ నగర్ కార్పొరేటర్ కావ్యహరీష్‌రెడ్డి, టిఆర్ఎస్ సీని యర్ నాయకులు హరీష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ అంతరించి పోతున్న కళలను కాపాడుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ముసునూరి అకాడమీ ఆఫ్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఆకాడమీ అధినేత ఇందిర, డాక్టర్ నిర్మలవిశ్వేశ్వరరావు, భారతీయం సత్యవాణి, యువ కళ వాహిని అధినేత వై.వి.నాగేశ్వర్‌రావు, బండ వెంకట్ రమణయ్య, రవికాంత్‌రెడ్డి, దాసరి రమేష్, నవీన్‌కుమార్, రేణుక చౌదరి, నరేష్, ముత్యాల పద్మ, రమాకుమారి పాల్గొన్నారు.

క్యాలెండర్‌ని ఆవిష్కరించిన కార్పొరేటర్ కావ్య

బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త గౌరారం నరసింహ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను, డైరీలను బాలాజీనగర్ కార్పొరేటర్ కావ్యహరీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాటాడుతూ కార్యక్రమంలో వార్డ్ కమిటి సభ్యులు ప్రభాకర్ గౌడ్, వెల్ఫేర్ ఆసోసియేషన్ అధ్యక్షులు భమండ్ల అశోక్, ఇ. అశోక్, శ్రీనివాస్, కృష్ణ, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, పంచగంగేశ్వర్, నరేంద్ర, సోమలింగం, నరేంద్ర, గోపాలరత్నం, విశ్వనాథ్ పాల్గొన్నారు.

మాదాపూర్ డివిజన్‌లో సమీక్షా సమావేశం

మాదాపూర్, జనవరి 2, మనం న్యూస్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్లు, సామాజిక కార్యకర్తలు, నాయకులతో అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. జీహెచ్ ఎంసీ వెస్ట్ జోన్ కమిషనర్ హరిచందన, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరిచందన మాట్లాడుతూ డివిజన్‌లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రజల సహకారం ఉంటే పనులు వేగంగా జరిగే ఆస్కారం ఉంటుందన్నారు. డివిజన్ పరిధిలోని వివిధ సమస్యల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన నగరం కార్యక్రమం ఈ నెల 6వ తేదీన మాదాపూర్ డివిజన్‌లో జరుగుతుందని తెలిపారు. మంత్రి కేటీఆర్ హాజరయ్యే ప్రజలు నేరుగా తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లవచ్చునని పేర్కొన్నారు. చందానగర్ డిప్యూటీ కమిషనర్ వెంకన్న, ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్, వాటర్‌వర్క్స్, విద్యుత్ శాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ హరిచందన

ఆల్విన్‌కాలనీలో నాలా విస్తరణ పనులు పరిశీలన




నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ దొడ్ల

కూకట్‌పల్లి, జనవరి 2, మనం న్యూస్ : ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు నుంచి అంబీర్‌చెరువు వరకు నాలా విస్తరణ పనులను మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. నగరంలో రూ. 230 కోట్ల వ్యయంతో చేపట్టిన నాలాల విస్తరణలో భాగంగా నియోజకవర్గంలోని దీప్తిశ్రీనగర్, హఫీజ్‌పేట్, అంబీర్‌చెరువు, ధరణి నగర్ నాలాల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. నాలాలపై అక్రమ నిర్మాణాలను తొలగించి, సమస్యలను పరిష్కరించి నాలాలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటా యించనున్నట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి ఎటు వంటి నష్టపరిహారం ఇవ్వటం కుదరదని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. ప్రజల అవస్థలను నివారించటం కోసమే చేపట్టిన నాలాల విస్తరణకు అందరూ సహకరించాలని కోరారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం పేదలకు అన్ని రకాలు గా సహాయం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్రహిల్స్ వాసులు తెలిపిన సమస్యలను పరిగణన లోకి తీసుకుని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ప్రాజెక్టు డీఈ రామచంద్రం, టీఆర్ఎస్ నాయకులు చంద్రకాంతరావు, వాలా హరీష్, కాశీనాథ్ యాదవ్, శివరాజ్‌గౌడ్, లక్ష్మి పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలో...

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటీ హిల్స్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణ పనులను మంగళవారం చేపట్టారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ జానకి రామరాజు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు రంగనాథరాజు, కార్యదర్శి బాలనరసయ్య, కాలనీ వ్యవస్థాపకుడు పూర్ణచందరరావు, వార్డు సభ్యులు బోసురెడ్డి, భరత్, టీఆర్ఎస్ నాయకుడు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే గాంధీ అభినందనలు



దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి 24 గంటలు రైతులకు ఉచిత విదుత్ సరఫరా చెయ్యటం అద్భుతమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సీఎం కేసీఆర్‌ని కలిసి ఈ అంశంపై అభినందనలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించవలసిందిగా కోరారు. సీఎం ఇందుకు సానుకూలంగా స్పందించారు.

విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సబిహాబేగం

కూకట్‌పల్లి, జనవరి 2, మనం న్యూస్ : విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అల్లాపూర్ కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ సాయి చైతన్య స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ ప్రశ్న, జవాబుల పుస్తకాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల మధ్య పోటీతత్వం పెరిగిపోవడంతో విద్యార్థులు చదువును ఇష్టపడి చదవాలన్నారు. రాబోయే పరీక్షలకు ఈ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా చదువాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని, మానసికంగా ఒత్తిడిని పెంచి, చదివించడం కన్నా, చదువుపై శ్రద్ధ కలిగించేందుకు ప్రయత్నిస్తే విద్యార్థులకు విజయం సులభమన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరారెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఇస్మాయిల్, లక్ష్మీ పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్య పరిష్కారం

అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రినగర్‌లో తాగునీటిలో కలుషితనీరు కలిసి సరఫరా అవుతుందని స్థానికులు కార్పొరేటర్ సబిహాబేగంకు ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కార్పొరేటర్ జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌కు ఫోన్ చేసి కలుషిత నీటి సరఫరా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గాయత్రి నగర్ అధ్యక్షులు సుదర్శన్‌గుప్త, ఇస్మాయిల్, సంపత్‌రెడ్డి, జహంగీర్‌బాబా పాల్గొన్నారు.

చినజీయర్ స్వామిని కలిసిన కాండూరి దంపతులు



చిన్నజీయర్ స్వామితో కాండూరి దంపతులు

బాలానగర్, జనవరి 2, మనం న్యూస్ : ఈ నెల 10 వ తేదీన నిర్వహించనున్న శ్రీగోధా రంగనాథస్వామి కళ్యాణోత్సవానికి రావాల్సిందిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామిని బాలానగర్ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య కోరారు. శంషాబాద్ శ్రీరామనగరంలోని ఆయన నివాసంలో కార్పొరేటర్ కాండూరి దంపతులు ఆయనను కలిశారు. ఈ సంద ర్భంగా కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ముద్రించిన ఆహ్వాన పత్రికలను చిన్నజీయర్ స్వామి ఆవిష్కరించారు. అనంతరం మొదటి పత్రికను చిన్నజీయర్ స్వామికి అందజేసి కళ్యాణ మహోత్స వానికి రావాల్సిం దిగా ఆహ్వానించారు. అనంతరం శ్రీమన్నారా యణ రామానుజ చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ భగవంతుని కార్యాన్ని నిర్వహిస్తున్న మీకు, మీ డివిజన్ ప్రజలకు మా ఆశీస్సులు తప్పకుండా ఉంటాయన్నారు.

మియాపూర్‌లో పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



శేరిలింగంపల్లి, జనవరి 2, మనం న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం మియాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర శేరిలింగంపల్లి మండల శాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పిఆర్‌టియూ రాష్ట్ర నాయకులు రామచంద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దయానంద్, పిఆర్‌టియూ రాష్ట్ర నాయకులు కె.బాల్‌రెడ్డి, శేఖర్, జిల్లా నాయకులు సుధ, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖాజాగూడలో నూతన సంవత్సర వేడుకలు



గచ్చిబౌలి, జనవరి 2, మనం న్యూస్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం ఖాజాగూడ తెరాస పార్టీ కార్యాలయంలో రాయదుర్గం క్రైస్తవులు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు దార్గుపల్లి నరేష్, పాస్టర్ సురేష్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం



ఎమ్మెల్యే వివేక్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, జనవరి 2, మనం న్యూస్ : ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డి పోచంపల్లిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కె.పి.వివేకానందఒక ప్రకటనలో తెలిపారు. పటాన్‌చెరులో సేవలందిస్తున్న ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం ఘట్‌కేసర్‌కు బదిలీ చేస్తున్న విషయం తెలుసుకుని కుత్బులాపూర్‌లో ఆసుపత్రి ప్రధాన్యతను ఉన్నతాధికారులకు వివరించానని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి బదిలీ చెయ్యటానికి అధికారులు అంగీకరించినట్లు ఆయన తెలిపారు. దీని వల్ల అనారోగ్యంతో గాంధీ, ఉస్మానియాకు వెళ్లే నియోజకవర్గంలోని రోగుల కష్టాలు తీరుతాయన్నారు. ఈ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో రోగులకు అన్ని సౌకర్యాలతో వైద్య సేవలు అందుతాయన్నారు.

కూకట్‌పల్లిలో బిజెపి మహిళా మోర్చా జిల్లా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న సులోచన

కూకట్‌పల్లి, జనవరి 2, మనంన్యూస్ : బిజెపి మహిళా మోర్చ జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని కూకట్‌పల్లిలోని వన్‌ప్లస్ హోటల్‌లో మంగళవారం నిర్వహించారు. జిల్లా బిజెపి మహిళా విభాగం అధ్యక్షురాలు వడ్లమూడి సులోచన అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాధవరం కాంతారావు, మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల విజయ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నెల 5వ తేదీన కూకట్‌పల్లి వన్ ప్లస్ హోటల్‌లో నిర్వహించే రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సమావేశం విజయవంతం చేయాలని తీర్మానించారు. ఈ సమావేశ ఏర్పాట్ల గురించి ప్రధానంగా చర్చించారు. అనంతరం మహిళ అధ్యక్షురాలు వడ్లమూడి సులోచన మాట్లాడుతూ ఈ సమావేశానికి మహిళ మోర్చా జాతీయ అధ్యక్షులు శ్రీమతి విజయ రహత్కర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశంలో మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగపరిమిళ, రాష్ట్ర కార్యదర్శి శిల్పారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు హేమలత, కల్పన, ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

తులసినగర్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక



కూకట్‌పల్లి, జనవరి 2, మనం న్యూస్ : కాలనీల సంక్షేమ సంఘాలు అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళ వారం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని తులసిన గర్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే గాంధీని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి నూతన సభ్యులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా యాదగిరి, ఉపాధ్యక్షులుగా శారద, ప్రధాన కార్యదర్శిగా సుందరయ్య, సంయుక్త కార్యదర్శిగా రమేష్‌బాబు, కోశాధికారిగా మాధవరావు ఎన్నికయ్యారు. తమకు పదవులు అప్పగించిన వారికి నూతన సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజనరేంద్రరెడ్డి, గోపాల్ యాదవ్, శ్రీనివాస్, ఏసు పాల్గొన్నారు.

బుధవారం
3 | జనవరి
2018
www.manamnews.com
మనం మార్గం

నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
1) 64 2) 87 3) 96 4) 101
2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం లోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
1) 120 2) 210
3) 246 4) 301
3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
3) 1, 2 4) పైవేవీ కావు
4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
3) ప్రధానమంత్రి
4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి
5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
1) సభ్యుల్లో 1/4 వంతు
2) సభ్యుల్లో 1/2
3) మొత్తం సభ్యులు
4) సభ్యుల్లో 10 వంతు
6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
1) రూ.75 లక్షల వరకు
2) రూ.1 కోటి వరకు
3) రూ.3 వరకు
4) రూ.5 కోట్ల వరకు
9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
3) ఐపీసీ కోడ్ 4) హెచ్‌ఎస్ఎన్ కోడ్
10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్
11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
4) పైవన్నీ
12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
1) రిటర్న్ దాఖలు చేయడం
2) ఇన్‌వాయిస్ రూపొందించడం
3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
4) పైవేవీకావు
13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
4) పైవేవీకావు
14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
1) 2 2) 3 3) 4 4) 5
15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
1) 1 శాతం 2) 2 శాతం



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
ఎకనామిక్స్

3) 3 శాతం 4) 4 శాతం
16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
3) ఎలక్ట్రిసిటీ 4) పైవన్నీ
17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
3) మూడేళ్లు 4) రెండేళ్లు
18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
1) 2014 - 15 2) 2015-16
3) 2016-17 4) 2017-18
19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
1) 12 శాతం 2) 13 శాతం
3) 14 శాతం 4) 15 శాతం
20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) ఫరీదాబాద్ 2) న్యూఢిల్లీ
3) గుర్గావ్ 4) ఆగ్రా
21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
1) ధరల నియంత్రణ
2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ
22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
3) జీఎస్టీ కౌన్సిల్
4) జీఎస్పీ (GST Suvidha Provider)
23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
1) 10404 2) 14404
3) 14440 4) 10444
24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్
25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
3) ఆగ్రా 4) న్యూఢిల్లీ
26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
1) 126 2) 266
3) 366 (12A) 4) 441 (2B)
27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
1) సెజ్ వ్యవహారాలు
2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
3) 1, 2 4) పైవేవీకావు
28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్‌ఎస్ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ
29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
1) 10 శాతం 2) 90 శాతం
3) 80 శాతం 4) 20 శాతం
30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
1) 20 శాతం 2) 30 శాతం
3) 40 శాతం 4) 50 శాతం
31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
3) ప్రాధాన్యతా డీలర్
4) హెచ్‌ఎస్ఎన్ డీలర్
32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
1) బీఐఎన్ 2) యూఐఎన్
3) యూడీఐ 4) టీఏపీ
33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాబ్?
1) 3 శాతం 2) 17 శాతం
3) 18 శాతం 4) 0.25 శాతం
34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
2) వినియోగదారుల సంక్షేమ నిధి
3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 2; 5) 2; 6) 1; 7) 2; 8) 1; 9) 4; 10) 4; 11) 1; 12) 3; 13) 2; 14) 3; 15) 3; 16) 4; 17) 1; 18) 2; 19) 3; 20) 1; 21) 4; 22) 1; 23) 2; 24) 3; 25) 1; 26) 3; 27) 3; 28) 1; 29) 2; 30) 4; 31) 2; 32) 2; 33) 4; 34) 2.

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
1) 2001-10 2) 2011-20
3) 2021-30 4) 1991 - 2000
2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
1) ఏప్రిల్ 22 2) మే 22
3) జూన్ 20 4) డిసెంబర్ 21
3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
1) యునెస్కో 2) యూఎన్ఈపీ
3) 1, 2 4) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
1) పశ్చిమ కనుమలు
2) ఈశాన్య హిమాలయాలు
3) తూర్పు కనుమలు
4) అండమాన్ నికోబార్ దీవులు
5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
1) మెక్సికో 2) నైరోబీ
3) లండన్ 4) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయో డైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
1) శ్రీలంక 2) వెనెజువెలా
3) కొలంబియా 4) ఇండోనేసియా
7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
1) 46 2) 48
3) 50 4) 52
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 1993 2) 1994
3) 1995 4) 1996
9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
1) చెన్నై 2) బెంగళూరు
3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (UNEP) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూఢిల్లీ
3) వాషింగ్టన్ 4) నైరోబీ
11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
1) గిర్ అడవులు
2) వేనాడ్ అభయారణ్యం
3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ
12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
1) ఎకోటైప్ 2) ఎకోటోన్
3) సినటైప్ 4) ఇకార్డ్
13. ఆవరణ వ్యవస్థ (**Eco system**) అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లైమెంట్స్
14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
1) క్లైమెంట్స్ 2) క్రెబ్స్
3) హెకెల్ 4) ఓడం
15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
1) జనాభా 2) జీవ మండలం
3) జీవ సమాజం 4) జీవగోళం
16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
1) ఆకురాల్చే అడవి
2) వర్షాధార అడవి
3) గడ్డి నేల
4) టండ్రా
17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2; 2) 2; 3) 2; 4) 1; 5) 4; 6) 1; 7) 3; 8) 1; 9) 1; 10) 4; 11) 1; 12) 2; 13) 1; 14) 1; 15) 3; 16) 4; 17) 1.

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these

2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal

3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai

4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat

5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan

6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines

7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer

8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur

9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ అవేర్‌నెస్

10. Liliane Bettencourt, the world's wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane

12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha

13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France

14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador

15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these

16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada

17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these

18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

కాంపిటీటివ్ ఎగ్జామ్స్
ఇంగ్లిష్

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice
Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice
The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

E ... ll over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

T ... *sh* *n* ... *oi*
1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

E ... matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**
Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.) People speak English

→ **(Advice)**
Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds

I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

P
P

1. Identify the active form of the sentence. (They informed him the ...
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.

2. Identify the passive form of the sentence. (A
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village

3. Identify the correct passive sentence. (no T
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood

4. Identify the correct passive voice for the following sentence.
(T 1
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport

5. How did you break this glass without using any tool?
(T P 1
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?

6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently

S P)

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

భయం బయంగా వికారబాద్‌లో రోడ్లు

వికారబాద్,టౌన్ జనవరి02, మనం న్యూస్: వికారబాద్‌ల జిల్లాలో అనేక మండలల్లో వర్ష కాలంలో దెబ్బతిన్నా రోడ్లు ఇప్పటి వరకు కనీస మరమత్తులు లేవని, గ్రామలలో రొడ్ల పై వహనాలు నడిపిన ఎక్కడ ప్రమాదలు జరుగుతాయెనని భయం బయం. వర్షలకు రొడ్లు కొతకు గుర్రై పూర్తిగా ప్రమాదబరితంగా మారి రాత్రి వెళ్లలో ప్రమాదలు జరిగిన సంఘటణలు ఎన్నొ ఉన్నాయి. ఇప్పటి వరకు ఆర్‌అండ్‌బి అదికారులకు తేలిసిన తేలికిగా తీసుకొనటం ఎ ప్రజనాయకునికి చేప్పేన, ఎ అధికారికి చేప్పిన స్పందన లేదని పలు గ్రామాల ప్రజలు వేదనతో తేలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతూన్నార.

బాయిలర్ మిషన్ పేలి నలుగురికి గాయాలు



ప్రమాదంలో గాయపడిన కార్మికుడు

ఎల్బీనగర్, జనవరి 02, మనంన్యూస్:బాయిలర్ మిషన్ పేలి నలుగురికి గాయాలైన సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రీన్‌హిల్స్ కాలనీలో ఉన్న సురభి ఏలైట్ హోటల్‌లో రైస్ స్టీమర్ పేలి నలుగురి కార్మికులకు స్వల్ప గాయాలయ్యాయి. వైద్య పరీక్షల నిమ్మితం గాయపడ్డ కార్మికులను ఆసుపత్రికి తరలించారు. కేసును నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


వనస్థలిపురంలో సందడి చేసిన ఆస్ట్రేలియా మిస్ వరల్డ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మిస్ వరల్డ్

వనస్థలిపురం, జనవరి 02, మనంన్యూస్: మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా 2017 ఎస్మా వల్డోర్ మంగళవారం సాయంత్రం వనస్థిపురంలో సందడి చేశారు. క్రాంతిహిల్స్ కాలనీలోని సెయింట్ ప్రాన్సెస్ స్కూల్‌లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ విద్యార్ధులు బాధ్యతతో చదువుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు. తాను సైకాలజీలో డిగ్రీ పూర్తిచేశానని, మోడలింగ్‌లో రాణించాలనే పట్టుదలతో ప్రపంచ స్థాయికి వెళ్ళగలిగానని అన్నారు. లక్ష్యాన్ని నిర్ణయించుకోని అందుకు అనుగుణంగా కృషి చేయాలని అన్నారు. యువతరంగ్ సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి డిబెట్ పోటీల్లో విజేతగా నిలిచిన పాఠశాల విద్యార్ధి పూజను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సతీష్ శికా, ప్రిన్సిపాల్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

కీసర మండలం నూతన తహసీల్దారుగా సురేందర్ నియామకం




నూతన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సురేందర్

కీసర,(జనవరి2)మనం న్యూస్.కీసర మండలం తహసీల్దార్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన సురేందర్ ఇది వరకున్న మాజీ తహసీల్దార్ ఉపేందర్‌రెడ్డి పంచాయతి రాజ్ శాఖ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతులు పొందడంతో. మంగళవారం నాడు కీసర మండల నూతన తహసీల్దారుగా భాద్యతలు చేపట్టారు.

నేడు సావిత్రిబాయిపూలే జన్మదినోత్సవం

శామీర్‌పేట, జనవరి 02, మనంన్యూస్ : ఎవరి పేరు చెబితే... కోటాను కోట్ల శాంతి కపోతాలు రెక్కలు విప్పార్చి ఆకాశన ఎగిరిపోతున్న అనుభూతి కలుగుతుందో... ఎవరి స్మృతి మధిలో మెదిలితే సంకెళ్లు తెగుతున్న స్వేచ్ఛారాగం అమృతమై వినిపిస్తుందో... చిత్తరువు ముందు నిలబడితే సగం ఆశాశం నెల మీదకు వంగి భూమి చుబుకాన్ని ముద్దాడినట్లు, భూమి బందనాలను తెగతెంచుకోని ఆకాశంలోకి జెండాలా ఎగిరినట్లు ఒక విముక్తి దృశ్యం కనుల ముందు కదలాడుతుందో... దేశంలోనే బడుగు, బలహీన, అటడుగు, సమాజిక వర్గాలకు అక్షర జ్ఞానానికై తన జీవితాన్ని అంకితం చేస్తూ... దేశ చరిత్రలో మహా ఉపాధ్యాయులుగా నిలిచిన ఆ మహిళా మూర్తియే సావిత్రిబాయిపూలే...!

> ఆనాటి నుంచి ఈ నాటి వరకు బడుగు, బలహీన వర్గాలకు మార్గదర్శి, ఎందరో మహిళా మనులకు స్పూర్తి దాయకం సావిత్రిబాయి జీవితం. దళితులు, బడుగు - బలహీన, అట్టడుగు వర్గాల అభివృద్దిక్తై జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మనిషి సావిత్రిబాయిపూలే. ఆమె జయంతి సందర్భంగా ''మనం'' ప్రత్యేక కథనం.



దోమలో

సావిత్రి బాయి పూలె భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయురాలు మరియు రచయిత. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతి రావ్ పూలె భార్య కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆమె ఆధునికి విధ్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యాపడుతుందని ఆమె ఆధునికి విధ్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రి బాయి భర్తతో 1848 జనవరి 1న పుణేలో మొట్ట మొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా భూత్రుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆమె దంప తులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారు. బాల్యవివాహాలకు, మూడనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేఖగా బలమైన ఉధ్యమం నడిపారు.

మేడ్చల్ కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

మేడ్చల్,జనవరి 2, మనంన్యూస్ : ప్రజలకు ప్రభుత్వ పథకాలు ,సేవలు అందించుట పుణ్యా కార్యక్రమని, అన్ని మతాలు కోరుతున్నది జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎంవీరెడ్డి అన్నారు. జిల్లా అధి కారుల సంఘం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో నూతన సంవత్సరం వేడుకల్లో ఆయన పాల్గొ న్నారు. కేక్‌ను కట్ చేసిన కలెక్టర్ జిల్లా కలెక్టరే ట్ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో, రవా ణా శాఖా మంత్రి మహేందర్‌రెడ్డి, జెడ్పీ చైర పర్సన్ సునితా మహేందర్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని నూతన సంవ త్సర శుభాకాంక్షలను తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ ధర్మా రెడ్డి, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు సురే ష్, కార్యదర్శి ఉపేం దర్‌రెడ్డి, టీజీఓ అధ్యక్షుడు వినయి, డీఎఫ్ఓ, డీఆర్‌డీఓ, సీపీఓ,పాల్గొన్నారు.



కలెక్టరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్

ఎట్టకేలకు దిగి వచ్చిన బద్రీ బార్ యాజమాన్యం

- బాధితుడికి చేరని నష్ట పరిహారం
- మధ్యవర్తులే దిగమింగిన వైనం
- ఇకనైనా బాధితుడి కులుంబానికి తగిన న్యాయం చేయాలి

: దళిత సంఘాల నేతలు

మేడ్చల్, జనవరి 2, మనంన్యూస్ : కాప్రా జమ్మిగడ్డ బద్రీబార్ లో దళిత యువకుడిపై దాడి చేసిన కేసులో బార్ యాజమాన్యం ఎట్టకేలకు దిగి వచ్చి బాధితుడు చిన్నారావు, కుటుంబీకులతో కాళ్ల బేరానికి వచ్చిన ఉదంతమిది. డిసెంబర్ 31న బార్‌కు వచ్చిన దళిత యువకుడు చిన్నారావు బార్‌లో మెయింటెన్స్ సరిగ్గా లేదని దీనిపై ప్రశ్నించగా, ఆయనపై భార్‌యజమాని, సిబ్బంది అ కారణంగా దాడి జరిపింది. ఈ నేపథ్యంలో బాధితు డిపై జరిగిన దాడిని నిరసిస్తూ బార్‌ఎదుట దళిత సంఘాలు, పలు యువజన సంఘాలు, స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. అంతే కాకుండా బద్రీ బార్‌ను మూసి వేయాలని , వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్న దళిత సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాలనీ వాసులు స్దానికుల నుండి పెద్ద ఎత్తున నిరసన సెగలు తాకడంతో పాటు, ఉదృతంగా ఆందోళన కార్యక్రమాలకు దిగడంతో బార్ యజమాన్యంపై తీవ్ర వత్తిడి పెరిగింది. ఎప్పుడు, ఎక్కడ తమపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు అవుతుందనే భయాందోళనలకు గుర్రై బార్ యాజమాన్యం ఆఘ మేఘాల మీద మధ్య వర్తులను ఆశ్రయించారు. అంతే కాకుండా ప్రజా ప్రతినిధులు , పోలీసుల వత్తిడి , సూచన మేరకు బద్రీ బార్ యాజమాన్యం దిగి రాక తప్పలేదు. దీంతో తప్పని సరి పరిస్థితుల్లో బార్ యజమాన్యం మద్యవర్తుల ద్వారా బాధితుడి, వారి కుటుంబంతో రాజీ ప్రతిపాదనలు చేశారు. అయితే నేటి వరకు బాధితుడు చిన్నారావుకి మాత్రం ముందుగా కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా బద్రీ బార్ యాజమాన్యం ముట్టచెప్పలేదని, బాధితుడికి దక్కాల్సిన నష్ట పరిహారం మధ్యలో మధ్యవర్తులే దిగమింగారని బహిరంగ ఆరోపణలు వినపడుతున్నాయి. ఇకనైనా బాధితుడి కులుంబానికి తగిన న్యాయం చేయాలని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు.

సోషల్ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం కన్వీనర్‌గా నిర్మల్‌కుమార్

హైదరాబాద్, జనవరి 2(మనంన్యూస్) దేశవ్యాప్తంగా ఉన్న సోషల్ ఎంప్లాయిస్ కోసం నూతనంగా ఏర్పడిన సంక్షేమసంఘం జాతీయ్య ఆధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్ యాదవ్. అన్ని రాష్ట్రాల్లో నూతనంగా కన్వినర్ ప్రెసిడెంట్‌లను ఎంపిక చేశారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లకు సామాజీక వెత్త బడుగు బలహీ న, దళిత, బిసి, వర్గాల నాయకుడు నిర్మల్ కుమార్ యాదవ్‌ను రెండు రాష్ట్రాలకు నూతన కన్వినర్‌గా నియమించారు. ఈసం దర్బంగా సోషల్ ఎంప్లాయిస్ సభ్యులు నాయకులు అయనకు శుభాకాక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

మంత్రి తలసానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలు పుతున్న శేఖర్‌యాదవ్

కుత్బుల్లాపూర్, జనవరి 2, మనం న్యూస్ : రాష్ట్ర మం త్రి తలసాని శ్రీనివాస్ యాద వ్‌కు జగద్గిరిగుట్ట యాదవ సం ఘం నేతలు నూతన సంవత్స ర శుభాకా ంక్షలు తెలిపారు. తెలంగాణ బిసి సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.కె. శేఖర్ యాదవ్ ఆధ్వర్యం లో మం త్రిని కలిసి శుభాకా ంక్షలు తెలి పారు. మంత్రిని కలిసిన వారి లో యాదవ సంఘం నేతలు సమ్మయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్,నర్సింగ్‌యాదవ్, కృష్ణ ఉన్నారు.

ఉప్పల్ మార్కెట్ రోడ్లపై సంతలో అక్రమ వసూళ్లను అరికట్టండి



సంతలో డబ్బులు వసూల్‌ను అరికట్టాలని ఉప్పల్ జీహెచ్ఎంసి కార్యాలయంలో కూరగాయాల వ్యాపారుల వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఉప్పల్ జోన్,జనవరి 2 (మనం న్యూస్) : గాంధీనగర్ మార్కెట్‌లోని రోడ్లపైన సంతలు ఏర్పాటు చేసుకొని కూరగాయలు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామని ఆ ఇంటి యజమానులు 50 నుండి 100 రూపాయలు వసూలు చేస్తున్నారని మాకు తగు న్యాయం చేయాలని ఉప్పల్ జీహెచ్ఎంసి కమీషనర్ డాక్టర్ యాదగిరి రావుకు, వ్యాపారస్తులు ,సిపిఎం నాయకులు ఎర్రం శ్రీనువాసు,గుంటోజు బీశ్మాచారీ,సుభానీ, రఫిక్, నీలం కృష్ణలు వినతి పత్రం అందజేశారు. గతంలో మున్సిపల్ అధికారుల అధ్వర్యంలో వసూలు చేసే తైబజారును కూడా రద్దు చేశారని అందుకు తాము కృతార్ధులమన్నారు.

అంకిత భావంతో పని చేస్తే తగిన గుర్తింపు



గంగాధర్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్పోరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్

నాచారం, జనవరి 2 మనం న్యూస్ : అధికారులు విధి నిర్వహణ అంకీత బావంతో పని చేస్తే ప్రజలలో ఎప్పుడు గుర్తింపు ఉంటుదని నాచారం కార్పోరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ అన్నారు. మంగళవారం జీహెచ్‌యంసీ ఈస్ట్ జోన్ కమిషనర్ గంగాధర్‌రెడ్డి పదవి విరమణ సందర్భంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం పరితపించే అధికారి గంగాధర్ రెడ్డి నాచారం డివిజన్ వర్షాలతో మునిగిపోతున్న దరుణంలో ప్రజల కష్టలు తెలిసిన అధికారిగా వెంటనే రూ. 2.45 కోట్ల నిధులు మంజూరీ చేసి లోతట్టు ప్రాంత ప్రజల కష్టలను తీర్చారు. పట్టుదలతో పని చేసే అధికారులను ప్రజలు ఎప్పుడు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. ఈ సదర్భంగా శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయిజెన్‌శేఖర్ పాల్గొన్నారు.

శబరిమలై యాత్రకు స్వాముల ప్రయాణం



బాలాపూర్, జనవరి 02,మనంన్యూస్: మండలం రోజులు ఎంతో నియమ నిష్ఠలతో అయ్యప్ప దీక్షను పూర్తిచేసుకొని నాదర్‌గూల్‌లోని అంగడి వీరభద్ర స్వామి సన్నిధానం నుండి యాతం శ్రీశైలం యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో 36 మంది స్వాములు ఇరిముడి ధరించి మంగళవారం శబరిమలై యాత్రకు బయల్దేరారు. ఈ సందర్భంగా శ్రీశైలం గురుస్వామి మాట్లాడుతూ హరిహర సుతుడైన అయ్యప్పస్వామిని భక్తితో కొలిచిన భక్తుల కష్టాలు దూరమవుతాయని, మాల దారణం నియమాల తోరణమని ఈ దీక్షవలన మానవులకి కామ, క్రోధ, మోహం వంటి దుర్గుణాలపై నియంత్రణ కలుగుతుందని అన్నారు.

అనుమతులకు మించిన అక్రమ నిర్మాణాలు

మాముళ్ళ మత్తులో అధికారులు

ప్రభుత్వ ఆదాయానికి గండి

చోద్యం చూస్తున్న సెక్రటరిలు

రాజకీయ అండదండలతోనే అక్రమ నిర్మాణాలు

ఘట్ కేసర్, జనవరి02, (మనంన్యూస్)ః ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాలల్లో అక్రమ నిర్మాణాలకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు కాసులకు కక్కుర్తి పడి అక్రమంగా నిర్మిస్తున్నవారికి అండగా ఉండటం జరుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అధిక మొత్తంలో అక్రమనిర్మాణాలు అన్నోజిగూడ, పోచారం, చౌదరి గూడ, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, యమ్నంపేట్, ఎన్ ఎఫ్‌సీ నగర్, ఏదులాబాద్, అంకుషాపూర్, అవుషాపూర్, నారపల్లి, కొర్రాముల, గ్రామాలకు సంబందిన గ్రామ పంచాయతి సెక్రటరీలే వెనుకల ఉండి ముందు బాగోతాలు నడిపిస్తున్నారని పలువురు తెలిపారు. గ్రామ పంచాయతిలో అనుమతుల పత్రాలల్లో ఒకటి ఉంటే నిర్మాణాలల్లో మరోకటి జరుగుతుందని, ఇలాంటి నిర్మాణాలను చూసి చూడనట్లు అధికారులు వ్యవహరించడం వల్ల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంలో కూడ పంచాయతీ సెక్రటరీల పాత్రకుడా ఉందని ఇలాంటి అధికారులు ప్రజలను, పంచాయతీ రాజ్ చట్టాలను మోసం రాజ్యాంగం ప్రకారం ద్రోహులే.. అని విద్యా వెత్తలు వాపోతున్నారు.

పంచాయతీ కార్యదర్శులు తప్పులు చేస్తే నోటీసులతోనే సరిపెడతారా..!



యమ్నంపేటలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న దళారులు

గ్రామ పంచాయతిలో పని చేసే గ్రామ కార్యదర్శులు తప్పులు చేస్తే కూడా చట్ట ప్రకారం శిక్షలు లేవా! శిక్షలు విధించకుండా నోటీసులతోనే సరిపెట్టిన జిల్లా ఉన్నతాధికారులు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భవననిర్మాణాలకు ఇచ్చిన అనుమతులల్లో నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తులు ఇచ్చిన వరకు మాత్రమే పనులు చేపడుతున్నారా లేదా అంతకు మించి అనుమతులు చేపతున్నారాని ఆలా చేపట్టి వారిపై తూతూ మంత్రంగా చర్యలు చేపట్టరే తప్ప అక్రమనిర్మాణాలు, అనుమతికి మించి నిర్మాణాలు చేపట్టిన వారిపై కేసులు చేయలేదని ప్రజలు అంటున్నారు. ఇదిలా ఉండగా అక్రమ నిర్మాణాలు, అనుమతికి మించి నిర్మాణాలు చేపట్టిన వారిపై కేసులు చెయ్యకుండా వారికి సహకరించిన కార్యదర్శులపై సంబందిత పై అధికారులు కూడా ఇంత వరకు ఎలాంటి చర్యలు కాని, వారిపై అధికార వేటు వెయ్యకపోవడం ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైకరికి నిద ర్శనమని పలువురు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చకుండా అడ్డుపడుతున్న ప్రజాప్రతినిధులుః సెక్రటరిలు మండలంలోని ఒక్కోక గ్రామంలో దాదాపు 3నుండి 5వరకు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ధళారులు, చట్టపరంగా కూల్చడానికి వెళ్తే స్థానిక రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులను ఇన్ డైరెక్టగా బెదిరింపులకు పాల్పడుతున్నారని కొంత మంది సెక్రటరిలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉండాలి

ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనువాసు

ఉప్పల్ జోన్,జనవరి 2 (మనం న్యూస్): నూతన సంవత్సర అందరికి చాల భాగా ఉండాలని ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనువాసు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉప్పల్‌లోని లక్ష్మారెడ్డి కాలనీ కమ్యూనిటీహాల్‌లో ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనువాసు కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ సంవత్సరంలో అన్ని శుబాలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరటేర్ మేకల అనలా హన్మంత్ రెడ్డి, నాయకులు మేకల హన్మంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్‌ను కట్ చేస్తున్న ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనువాసుతో ఉప్పల్ కార్పొరేటర్ మేకల అనలాహన్మంత్ రెడ్డి తదితరులు

ఓవైసీని కలిసిన దళిత నేత యుగేందర్



ఓవైసీని కలిసిన దళిత ఉద్యమ నేత గద్ద యుగేందర్

నాచారం, జనవరి 2 మనం న్యూస్ : యంఐయం అధినేత పాతనగరం పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీని రాష్ట్ర దళిత ఉద్యమ నేత గద్ద యుగేందర్ మర్యాద పుర్వకంగా కలిశారు. రాబోయే కాలంలో మైనార్టీలు, దళితులు, బీసీలు ఐక్యంగా ఉంటు హక్కుల సాధన కోసం పని చేస్తే నగరంలో పాటు రాష్ట్ర వ్యాప్తంగా యంఐయంకు మంచి రాజకీయ భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఆ దిశగా మైనార్జీలకు పెద్ద దిక్కు అయిన మీరు ప్రయత్నం చేయాలని కోరారు. నేడు దళిత, మైనార్జీ, బీసీ వర్గాల ప్రజలు ఐక్యం అయితే మనదే రాజ్యం అంటున్నారు. అందుకు యువత, అణుగరిన వర్గాల ప్రజలలో అటువంటి చైతన్య తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు. అందుకు అసదుద్దీన్ ఓవైసీ సుముఖత వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌడెల్లి ఈశ్వర్, నర్సింగరావు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.




కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్

షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు

అమీర్‌పేట, జనవరి 2, మనం న్యూస్: రహ్మత్ నగర్ డివిజన్ హబీబ్ ఫాతిమానగర్ కమ్యూనిటీ హాల్‌లో షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం పంపిణి చేశారు. డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ షఫీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పాల్గొన్నారు. కార్పొరేటర్‌తో కలిసి లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. టిఆర్ఎస్ నాయకులు దినేశ్ చౌదరి, సయ్యద్ బషీర్, సయ్యద్ షరీఫ్, మన్సూర్, ముకీమ్, సాబేర్ రమేశ్ గుప్తా, చాంద్, మౌలానా, సయ్యద్ ఇజాజుద్దీన్, ఎండి.బషీర్, అస్లాం, మొయిన్, మోతిన్ తదితరులున్నారు.





అస్సాంపై తెలంగాణ విజయం

జాతీయ సీనియర్ కబడ్డీ



హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: 65వ జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ మహిళల జట్టు అస్సాంపై విజయం సాధించారు. మంగళవారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన మహిళల మ్యాచ్‌లో తెలంగాణ జట్టు 44-40 తేడాతో అస్సాం జట్టుపై విజయం సాధించింది. పురుషుల విభాగంలో ఆంధ్రప్రదేశ్ 44-43 తో ఛత్తీస్‌గఢ్‌ను ఓడించింది. ఇక్కడ జరిగిన మహిళల విభాగం మ్యాచ్‌లో తెలంగాణ అమ్మాయిలు ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. కానీ, ప్రత్యర్థి అమ్మాయిలు కూడా తామేంతక్కువ కాదన్నట్టు ఆడారు. ఈ రెండు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. దీంతో మ్యాచ్ అంత ఉత్కంఠంగా సాగింది. నువ్వా-నేనా అన్నట్టు జరిగిన ఈ మ్యాచ్‌లో చివరికి తెలంగాణ జట్టు నాలుగు పాయింట్ల తేడాతో 44-40 స్కోరుతో విజయం సాధించింది. ఈ విభాగం ఇతర మ్యాచ్‌లలో హర్యాణ 65-10తో పాండిచ్చేరిపై, ఉత్తర్‌ప్రదేశ్ 27-26తో వెస్ట్ బెంగాల్‌పై, కేరళ 17-13తో పంజాబ్‌పై, కర్ణాటక 20-19తో చండీగఢ్‌పై, హిమాచల్ ప్రదేశ్ 39-21తో ఢిల్లీపై, గుజరాత్ 35-11తో ఉత్తరాఖండ్‌పై, మధ్యప్రదేశ్ 54-27తో జార్ఖండ్‌పై గెలుపొందాయి.

పరుషుల విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు 44-43 పాయింట్ల తేడాతో చత్తీస్‌గఢ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్ మొదటి నుంచే హోరాహోరీగా సాగింది. అయితే చివర్లో రెండో అర్ధ భాగం ముగిసే సమయానికి ఒక్క పాయింట్ ఆధిక్యం సాధించిన ఆంధ్రప్రదేశ్ జట్టు విజేతగా నిలిచింది. ఈ విభాగం ఇతర మ్యాచ్‌లలో మహారాష్ట్ర 68-20తో గుజరాత్‌ను, రాజస్థాన్ 45-43తో జార్ఖండ్‌ను, ఉత్తరాఖండ్ 51-23తో పంజాబ్‌ను, ఒడిషా 49-39తో అస్సాంను, రైల్వేస్ 45-15తో ఆంధ్రప్రదేశ్‌ను, హిమాచల్ ప్రదేశ్ 44-18తో బీఎస్ఎన్ఎల్‌ను, బిహార్ 39-27తో తమిళనాడును, గుజరాత్ 44-37తో పాండిచ్చేరిని, పంజాబ్ 60-15తో త్రిపురను, బిహార్ 45-43తో చండీగఢ్‌ను, బీఎస్ఎన్ఎల్ 41-34తో మనీపూర్‌ను ఓడించాయి.

మెట్రో పక్కన చిరు వ్యాపారులకు అమ్ముకునే అవకాశం కల్పించాలి

సెట్విన్ చైర్మన్ హినాయత్ అలీ భాక్రీ



ఉప్పల్‌లోని హాకర్స్‌కు చిరు వ్యాపారం చేసే అవకాశం కల్పించాలని ఉప్పల్ డిసికి వినతి పత్రం అందజేసేందుకు వచ్చిన సెట్విన్ చైర్మన్ హినాయత్ అలీ భాక్రీ జీహెచ్ఎంసిలో కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

ఉప్పల్ జోన్, జనవరి 2 (మనం న్యూస్) :- మెట్రో రోడ్లపైన గల హాకర్లకు పండ్లు, ఇతర వస్తువులను అమ్ముకునే వ్యాపారులకు కొద్దిమేర చోటు అవకాశం కల్పించాలని సెట్విన్ చైర్మన్ హినాయత్ అలీ భాక్రీ అన్నారు. ఇందులో భాగంగా ఉప్పల్‌కు చెందిన హాకర్స్ జీహెచ్ఎంసి కార్యాలయానికి వచ్చి సంబంధిత కమీషనర్‌కు వినతి పత్రం అందజేవారు. ఈ సందర్భంగా చైర్మన్ హినాయత్ అలీ భాక్రీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్రో స్టేషన్ ప్రారంభం కావడంతో సుమారు 8వేల మంది హాకర్స్‌లో సుమారు 6వేల మందికి ఉపాధిలేక రోడ్డున పడ్డారన్నారు. ప్రభుత్వం ,మెట్రో సంస్థ వారు దీర్ఘంగా ఆలోచించి వారికి ఉపాధి కల్పించాలన్నారు. హాకర్స్‌కు మెట్రో స్టేషన్ ప్రక్కన గాని, రోడ్డుకు ఓ ప్రక్కగాని హాకర్స్‌ను చిన్న చిన్న వ్యాపారం చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాకర్స్ అధ్యక్షుడు అలీ భాకరీ, ఉప్పల్ కార్పొరేటర్ మేలక అనలా రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రేహానా, సెక్రటరీ, నజీరీనా,,సిటీ ప్రెసిడెంట్ అక్రమ్,ప్రకాష్, శివారెడ్డి, కృష్ణ, బషీర్, రాణి, దేవి, విజయ, తదితరులు పాల్గొన్నారు.



8 నుంచి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్

బ్రౌచర్‌ను ఆవిష్కరించిన శాట్స్ చైర్మన్

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: 4వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ ఈ నెల(జనవరి) 8 నుంచి జరుగనుంది. ఈ చాంపియన్‌షిప్ బ్రౌచర్‌ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం శాట్స్ కార్యలయంలో ఆవిష్కరించారు.

ఈ చాంపి యన్‌షిప్‌లో అండర్-10, 12, 14 బాలబాలికల విభాగాల్లో పోటీలు జరుగుతాయి. ఈ పోటీల్లో వివిధ విభాగాల నుంచి దాదాపు 300 క్రీడాకారులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వరయంలో ఈ పోటీలను హైదరాబాద్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జనవరి 8 నుంచి 9 వరకు ఈ పోటీలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ కె. రంగారావు, గౌరవ కార్యదర్శి బి. చంద్రశేఖర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ రాజేష్ కుమార్, నిర్వహణ కార్యదర్శి కే.ఎం. చిష్తి, గౌరవ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్యూర్ మ్యాజిక్ డ్యూస్

హైదరాబాద్: బ్రిటానియా ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఇప్పుడు సూపర్ ప్రీమియం, రుచికర ప్యూర్ మ్యాజిక్ డ్యూస్ బిస్కెట్లను అద్భుతపూర్వ ఉత్పత్తి మోడల్‌లో విడుదల చేసింది. ప్యూర్ మ్యాజిక్ డ్యూస్ బ్రిడ్జ్ ఉత్పత్తులకు బ్రిటానియా పాదార్పణ చేయగా, అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఇదో విభాగంగా ఉంది. ఈ ఉత్పత్తి నలుపు, కరకరలాడే బిస్కెట్ కాగా, పై భాగంలో చాకోలెట్ ఉంటుంది. దీనితో వినియోగదారుల రుచికి అపురూపమైన అనుభవాన్ని అందిస్తుంది. ప్యూర్ మ్యాజిక్ డ్యూస్ ఆవిష్కారాలను ముందుకు తోడ్కొని వెళ్లేందుకు, ఉన్నత ఉత్పత్తి అనుభవాన్ని అందించేందుకు మరి యు మొత్తం మీద ఆహార కంపెనీగా మారేందుకు సంస్థ నిబద్ధతకు సాక్ష్యంగా నిలుస్తుంది. బ్రిటానియా గత ఎనిమిది సంవత్సరాలకు పైగా బిస్కట్ల విభాగంలో ఎటువంటి వాస్తవిక ఆవిష్కరణలను చేపట్టలేదు.

ఆంధ్రప్రదేశ్ 201 ఆలౌట్

గుజరాత్ 71/1 ● కూచ్ బెహర్ క్రికెట్ టోర్నీ

విజయనగరం: కూచ్‌బెహర్ ట్రోఫీ అండర్-19 క్రికెట్ టోర్నీలో గుజరాత్‌తో ఆరంభమైన మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 71/1 పరుగులు చేసింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ ఓపెనర్లు వంశీ క్రిష్ణ, కె. మహీప్ కుమార్‌లు శుభారంభాన్నే అందించారు. వీరు తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించారు. అనంతరం దూకుడుగా ఆడుతున్న ఆంధ్ర కెప్టెన్ మహీప్ కుమార్ 19 బంతుల్లో 5 ఫోర్లతో 26 పరుగులు చేసి ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన సీ.హెచ్. జోష్ (1), హర్షవర్దన్ (0), మహ్మద్ అన్వర్ రజా (6)లు తక్కువ స్కోర్‌కే పెవిలియన్ బాట పట్టారు. దీంతో ఆంధ్ర 79 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఒక వైపు వికెట్లు పడుతున్నా, మరోవైపు ఓపెనర్ వంశీ క్రిష్ణ మాత్రం దాటిగా ఆడాడు. ఈక్రమంలోనే ఇతను 72 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. మరో వైపు గుజరాత్ బౌలర్లు వరుస క్రమంలో వికెట్లు తీస్తూ పోయారు. అయితే చివర్లో కీలక ఇన్నింగ్స్ ఆడుతున్న వంశీ క్రిష్ణ 141 బంతుల్లో 17 ఫోర్లతో 95 పరుగులు చేసి ఏడోవ వికెట్‌గా వెనుదిరిగాడు. మరోవైపు వేగంగా ఆడిన మునీష్ వర్మ 22 బంతుల్లో 2 సిక్సులు, ఒక ఫోర్‌తో 27 పరుగులు చేసి ఔటయ్యాడు. అనంతరం ప్రత్యర్థి బౌలర్ల దాటికి తర్వాతి బ్యాట్స్‌మెన్ ఎక్కువ పరుగులు చేయలేక పోయారు. దీంతో ఆంధ్రప్రదేశ్ 55.3 ఓవర్లలో 201 పరుగులకు ఆలౌటై పోయింది. గుజరాత్ బౌలర్లలో అకాష్ పాండే, కే.ఆర్. పటేల్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు, ఎస్.ఎస్. సూర్యల్ రెండు వికెట్లు తీశాడు.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గజరాత్ ఓపెనర్లు నిలకడగా ఆడారు. వీరు మొదటి వికెట్‌కు 68 పరుగులు జోడించారు. అనంతరం హెట్ (36) ఔటయ్యాడు. అయితే తొలి రోజు ఆట ముగిసే సమయానికి గుజరాత్ 32 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 71 పరుగులు చేసింది. ఎమ్.ఎ. ఉమ్రిగర్ (32 బ్యాటింగ్), వీ.డి. షా (2 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఆంధ్ర బౌలర్ ఎస్. ఆశీశ్ ఒక వికెట్ తీశాడు.

అయ్యప్ప 18వ మహా పడిపూజ







సంగారెడ్డి, జనవరి 2, మనం న్యూస్: సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల అయ్యప్ప మందిరం దగ్గరలోని అప్పా వాటర్ ప్లాంట్‌లో మంగళవారం అయ్యప్ప 18వ మహా పడిపూజ నిర్వహించారు. పూరోహితులు గంగాధర్ శర్మ, శ్రీశైలం గురుస్వామి, ప్రకాష్ గురుస్వామి, సతీష్ గురుస్వామిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పూజలో అయ్యప్ప స్వామికి కుంభాభిషేకాలు నిర్వహించి భక్తి పరవశ్యం లో తెలిపోయారు. ఈ పూజా కార్యక్రమం గంగాధర్ నివాసంలో జరిపారు. ఈ పూజలకు అయ్యప్పలు, ప్రక్క గ్రామానుండి కూడా తరలి రావడం విశేషం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వామలు రాము, ప్రకాష్, పవన్, ఉదయ్, కిష్టరెడ్డి, మురళి తదితర గురుస్వామలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర ''రెవెన్యూ డైరీ'' ని ఆవిష్కరించిన కలెక్టర్



''రెవెన్యూ డైరీ'' లను ప్రారంభిస్తున్న కలెక్టర్ మాణిక్‌రాజ్‌కణ్ణన్



''రెవెన్యూడైరీ''లను ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ వాసం వెకంటేశ్వర్లు

సంగారెడ్డి, జనవరి 2, మనం న్యూస్ బ్యూరో: తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ ఆసోషియేషన్ సంగారెడ్డి జిల్లా ''రెవెన్యూ డైరీ'' ని నేడు అనగా ఈ నెల మంగళవారం రోజున స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్‌కణ్ణన్ సంయుక్త కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్‌కణ్ణన్ సంయుక్త కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా లో రెవెన్యూ ఉద్యోగులు రాత్రి పగలు తేడ లేకుంగా భూ ప్రక్షాళన కార్యక్రమం విజయవంతముగా పూర్తి చేయడం జరిగినది అన్నారు. రెవెన్యూ అకాడమి ని ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమము లో తెలంగాణ రెవెన్యు ఎంప్లయ్ సర్వీసెస్ అసోసియేషన్, జిల్లా కార్యదర్శి బొమ్మ రాములు, కోశాధికారి గోపాల్, సహ అధ్యక్షులు షఫీ, కార్య నిర్వహక కార్యదర్శులు బి. విజయ్ కుమార్, కె. వినయ్ కుమార్, మిట్టపల్లి వరప్రసాద్, నాయకులు శ్రీనివాస్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లయ్ సర్వీసెస్ అసోసియేషన్ సంగారెడ్డి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వీరేశం, బాలరాజు, జహీరాబాద్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దశరథ్ సింగ్, విజయ్ కుమర్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు గుండెరావు, సయ్యద్ ఉమర్ పాషా, నాయకులు, బి. కిషోర్, నాగరాజు రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వరిగుంతంలో దొంగతనాలు , బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

కొల్చారం , జనవరి 2 , మనం న్యూస్ : గ్రామంలో దొంగతనాలు , బాల్య వివాహాలు , సైబర్ నేరాలపై ఎస్సై పెంటయ్య అవగాహణ సదస్సు నిర్వహించారు.మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో మంగళవారం గ్రామాలలో జరుగుతున్న దొంగతనాలు , భాల్యవివాహాలపై సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు ముఖ్యఅథితిగా ఎస్సై పెంటయ్య హాజరై మాట్లాడుతూ గ్రామాలలో దొంగతనాలు జరుగకుండా గ్రామ కమిటీల ధ్వారా గట్టి నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రామంలో అపరిచిత వ్యక్తులు అనుమానంగా సంచరిస్తున్నట్లు కనిపిస్తే తక్షణమే పోలిసులకు సమాచారం అందించాలని సూచించారు.గ్రామంలో 18 సంవత్సరాలు నిండకుండా అమ్మయికి , 21 సంవత్సరాలు నిండకుండా అబ్బాయికి వివాహం జరుపుతున్నట్లైతే వెంటనే సంబందిత శాఖ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.పెళ్ళిడు రాకముందు పెళ్ళి చేస్తే వారి జీవితాలు నాశనమవుతాయి దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు పెళ్ళిడు తరువాతనే వివాహం చేయాలని అన్నారు.అంతే కాకుండా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో విపిఓ మహేందర్ , అశ్వాక్ , లక్ష్మా గౌడ్ , నర్సింలు గౌడ్ తదితరులున్నారు.



అవగాహణ కల్పిస్తున్న దృశ్యం

ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం

-టీఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు మాదాసు శ్రీనివాస్



మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, జనవరి 2, మనం న్యూస్: గత ప్రభుత్వాల హయాంలో రైతు లకు విద్యుత్ కోతల వలనే పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసు కున్నారని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరాను అందించే ప్ర యత్నం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీ నేతలు కనుమరుగయ్యే పరిస్థితి ఉండ డంతో టీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని టీఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. రైతు సంక్షేమమే ధ్యేయం గా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచిత 24 గంటల విద్యుత్, పెట్టుబడి కోసం ఎకరానికి రూ. 8 వేలతోపాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేం దుకు ఇ-పాస్ విధానంతో ఎరువులు, పండించిన పంటల కోసం గోదా ములను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పార్టీలు గల్లంతవ్వడం ఖాయమని మాదాసు శ్రీనివాస్ అన్నారు. రైతులకు ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడం వల్ల రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తూ తెలంగాణ ప్రభుత్వం కోసం మద్ధతు పలుకుతున్నారని, రైతు సంక్షేమం కోసం పని చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం వైపే తెలంగాణ ప్రజలు మొగ్గుచూపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాల రమేష్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు హైమద్, లింగం, నిజాం పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు


టేక్మాల్ , జనవరి 2, మనం న్యూస్ , మండల కేంద్రమైన టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను విధ్యార్థుల మద్య ఘనంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రదానోపాధ్యాయులు మిజ్బావోద్దిన్ 2018 సంవత్సరానికి సంబందించిన కేకును కట్ చేసి విద్యార్థులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర వేడుకలను ఉపాద్యాయులు, ఫిధ్యార్థులు ఆనందోత్సవాల మద్య జరుపుకున్నారు.



వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

ప్రజారోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షునిగా రమేశ్

హుస్నాబాద్, జనవరి 2, మనం న్యూస్: తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అద్యక్షునిగా అక్కన్నపేట మండలంలోని గద్దల రమేశ్‌ను ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అద్యక్షుడు తిప్పారపు సంపతి మంగళవారం ఉత్వర్వులు జారీ చేశారు.



గద్దల రమేశ్ (ఫైల్‌ఫోటో)

చిలిప్‌చేడ్ మండలంలోని అంగన్‌వాడీల సమావేశం



చిలిప్‌చెడ్ , జనవరి 2 , మనం న్యూస్ , మండల ఫరిధిలోని అన్ని గ్రామాల అంగన్‌వాడి టీచర్‌లతో మంగళవారం నాడు ఐసిడియస్ సూపర్‌వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్టాడుతూ పిల్లలు సక్రమంగా వస్తున్నారా రాని పిల్లలను అంగంవాడి కేంధ్రానికి తీసుకోరావాలని సుచించారు.గర్బిణి స్రీలకు బాలింతలకు పౌష్ఠికాహరం సక్రమంగా అందించాలని ఆమె తెలిపారు.అన్ని గ్రామాల రికార్డులను పరిశీలించారు.అంగంవాడిలు పత్యేక శ్రద్ద తీసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



మంగళవారం రోజు గాంధీభవన్‌లో భారీగా చేరికలు జరగటంతో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణసంచా పేల్చి బైక్‌లపై ర్యాలీ నిర్వహించటంతో రోడ్డు మొత్తం కార్యకర్తలతో నిండి ట్రాఫిక్ స్తంభించిపోయింది.



అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- ఓఆర్ఆర్, కేశవపూర్ పనులు త్వరగా పూర్తి చేయాలి
- న్యూ ఇయర్ వేడుకల్లో జలమండలి ఎండీ దానకిషోర్
- పదవీ విరమణ చేసిన అధికారులు

హైదరాబాద్ సిటీ, జనవరి 2(మనం న్యూస్): జలమండలిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. జలమండలి ఎండీ ఎం.దానకిషోర్ మంగళవారం ప్రధాన కార్యాలయంలో బోర్డు ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ జలమండలి చేపడుతున్న కార్యక్రమాలపై, ముఖ్యంగా నిర్ణీత సమయంలోగా హడ్కో ప్రాజెక్టు పనులు పూర్తి కావడంతో సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. అలాగే అనుకున్న సమయంలోగా ఓఆర్ఆర్ ప్రాజెక్టు, కేశవపూర్‌లోని 10 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించనున్న రిజర్వాయర్‌ను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వినియోగదారులకు మరింత సంతృప్తికరమైన సేవలందించేందుకు పునరంకితంకావాలని సూచించారు. ఈ వేడుకల్లో జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. సత్యనారాయణ, టెక్నికల్ డైరెక్టర్ డా.పీ.ఎస్. సూర్యనారాయణ, ప్రాజెక్టు-2 డైరెక్టర్ డి. శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్



బి. విజయ్ కుమార్ రెడ్డి, ఆపరేషన్స్-2 డైరెక్టర్ పి. రవికుమార్ జలమండలి ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడు ఎం.బీ. ప్రవీణ్ కుమార్, చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన పలువురు బోర్డు అధికారులకు సన్మానం..

జలమండలి వివిధ డివిజన్లలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన 22 మంది ఉద్యోగులను అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. వీరికి పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలను అధికారులు చెక్కురూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఆపరేషన్స్ డైరెక్టర్ అజ్మీరా కృష్ణ, పీ అండ్ ఏ జీఎమ్ ఎమ్ఏ ఖాదర్ జలమండలి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఎండీఏ విజయాలు బాధ్యతను పెంచాయి

- నూతనోత్సాహంతో పనిచేద్దాం
- విశ్వనగర నిర్మాణంలో సంస్థను ముందుంచుదాం
- హెచ్ఎండీఏ ఉద్యోగులకు కమిషనర్ చిరంజీవులు పిలుపు



హైదరాబాద్ సిటీ, జనవరి 2(మనం న్యూస్): నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ కొత్త ఉత్సాహంతో పనిచేయాలని హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ కమిషనర్ టి.చిరంజీవులు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో మొదటి పనిదినమైన మంగళవారం ఉదయం హెచ్ఎండీఏ సంస్థ ఉద్యోగులందరూ కమిషనర్ చిరంజీవులుకు పుష్పగ పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ 2017 సంవత్సరంలో హెచ్ఎండీఏ సాధించిన విజయాలు మరింత బాధ్యత ను పెంచాయని, అదే ఉత్సాహంతో నూతన సంవత్సరం 2018లో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. పారదర్శత, అవినీతి రహిత సేవలతో హెచ్ఎండీఏ ఉద్యోగులందరూ పనిచేసి ప్రజలు మన్ననలు పొందాలని కమిషనర్ సూచించారు. ఉద్యోగులందరూ సమిష్టిగా బాధ్యతాయుతంగా పనిచేసి హైదరాబాద్‌ను శ్వనగరంగా తీర్చిదిద్దే ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేయాలని కోరారు. కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీపీవో శరత్ చంద్ర, డైరెక్టర్ పురుషోత్తంరెడ్డి, విజిలెన్స్ విభాగం డీఎస్పీ రహమాన్ తదితర అధికారులు, హెచ్ఎండీఏ తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమూర్తి, కుమారస్వామి, ఇతర నాయకులు విజయకుమార్ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి. జనార్దన్‌రెడ్డికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం శుభాకాంక్షలు తెలిపింది. టీజీవో హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు ఎం.బి.కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో టీజీవో ప్రతినిధులు డా.హరికృష్ణ, చోళ ఓం ప్రకాష్ యాదవ్, మెట్టు సూర్య ప్రకాష్, ఏ.శ్రీకాంత్, వామన్ రాజు, విజయ్‌కుమార్, రాజ్‌కుమార్ కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- హైదరాబాద్ సిటీ, మనం న్యూస్